శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర జయం.

వడియరాజ చరిత్ర

(బుర్రకథ)

గ్రంథకర్త:

శ్రీ పరవస్తు [illegible] లాచార్య [illegible] మహోపాధ్యాయ [illegible] - శ్రీ [illegible]

సంస్కృత పండిత్ - చిన్న[illegible]

ధనసహాయులు:

శ్రీ వేముల శేషంరాజు - కొ[illegible]లు,

వైరా - ఖమ్మం జిల్లా.

ప్రకాశకులు:

భా[illegible]క మహాసంఘము,

కందులాపురం.

వయా కంభం - కర్నూలు జిల్లా.

గా॥ శ్రీ కె. టి. వెంకటస్వామిరాజుగారిచే తయారుచేయబడి...

1. స్త్రీ రసాదిరసాయణము

ఉడుకులు - అతిఉడుకులు - మేహ ఉడుకులు, ఉడుకు వలన జనించిన సమస్త వ్యాధులు హరించి, బలము - పుష్టి రక్తశుద్ధి - రక్తవృద్ధి కలుగజేయు సిద్ధౌషధము.

1) విశ్వదేవ, 2) కుచకోమలి, 3) సహస్రశతావరి, 4) మగశిరి, 5) రత్నపురుష, 6) అతిబల, 7) సన్నపస్లేరు, 8) బోడసరము, 9) అశ్వగంధి, 10) రక్తజీవంతి, 11) కన్యకోమలి, 12) మయూరశిఖి, 13) పురుషదంతి, 14) మోహినిదంతి, 15) నేలతాటి.

పై మూలికలచే రోగులకు తగురీతిగా తయారుచేసి దీర్ఘ - మొండి - భయంకర వ్యాధులకు యివ్వబడును.

రోగికి అవసరమైన 3 మూలికలు మాత్రమే కలిపి ఔషధము చేయబడును. ఎక్కువ మూలికలు కలుపబడవు.

బి. వి. సుబ్బారెడ్డి - ఏజంటు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర జయం.

శ్రీ వడియరాజ చరిత్ర

బుర్రకథ.

1 పాట - వకుళాభరణము - బేహాగ్

ప॥ పాహిగణనాథా - దయజూడుము నామీద ॥మాం పా॥
నీహారనిభశరీర -, నిరయహారా సుధాకర ॥మాం పా॥

అ॥ బొంతకొమ్ము పాద ముక్కంటికన్న వాడ వెన్నంటిరానాతోడ
నాయటులాడ గాపాడ ॥పాహి॥

చ॥ కందాలాప్రకీవిహార బృందారకవందితా - చంద్రధరా
శ్రీ వెంకట స్వామిరాజపూజితా ॥మాం పా॥

కం॥ శ్రీ వడియరాజవంశము
పావనమై యల్లలోక పాలనమునకున్
దావలమై రవిచంద్రధ
రావనులున్నంతవరకు రాజిలుచుండున్.

శా॥ శ్రీనారాయణుఁగొల్చి మధ్వునకు స్వదోయితో ముక్తివి
జ్ఞానానందు ప్రభంజనాత్మజుని ప్రజ్ఞాసాధు కీర్తించి కీ
ర్త్యాశిన్ వారికు ప్రస్తుతించి ధ్యానీవాల్లభ్య సేవించి సం
ధాన ప్రౌఢుల సత్కవీశ్వరుల మోదంబార ప్రార్థించెదన్.

వడియరాజ చరిత్ర - (బుర్రకథ)

—: సభా వర్ణన :—

సీ॥ ప్రాకటసకలకళాకౌశలత బ్రాహ్మ
పతిమించు ధరణీసురవర్యులార
తుందిలభాస్వదమంద భావాటోప
భార్గవుమించు భూపాలులార
దృఢలసద్ఘన స్వాపతేయ గోత్రాత్మజ
పతిమిత్రుమించు సద్వైశ్యులార
హాలముఖాంతంబున నకనలసద్భాతి
శూలిభిక్షము మాన్పు శూద్రులార

గీ॥ మీరు నా నేరిచినరీతి గోరినుడువు
పద్యగద్యములందును పాటలందు
తప్పులున్నను మన్నించి దయనుబ్రోవ
మ్రొక్కులిడుదును పదివేలు ముదముతోడ.

వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధి యగునట్లుగా నా యొనర్పంబూనిన వడియరాజుల చరిత్రంబునకు కథాక్రమం బెట్టిదనిన,

—: రగడ :—

From

శ్రీభాస్కరకుల వడియరాజగణ సేవితమందారా
వైభవేంద్ర ఘనపాపవిదూరా వారధిగంభీరా
త్రిభువనసృష్టి స్థితిలయకారణ దీనజనోద్ధరణా
ఇభరిపువిక్రమ వినుతపరాక్రమ యినవంశాభరణా

దశకంథరదానవ మదహారా తాటకిసంహారా
దశరథ రాజకుమారా ధరితీతనయ మనోహరా
ముందు నీ పదద్వంధంబులకును వందనములు జేసి
ఇందధరుని భారతిగణనాధుని యింపుగ గొనియాడి
వవనసందనుని విష్వక్సేనుని బాగుగనుతియించి
కవులందరికి నమస్కరించి గీకవులనోసరించి
శ్రీరమ్యంబగు వడియభూపతుల చారిత్రంబిపుడు
నేరుపుమీర రచింపగభూనితి నింపుదలిర్పగను
కందులాపురి పట్టణ కేలకమనియ్యాభరణ
సింధుబంధనా శ్రీరఘునందన శ్వేతాంబుజనయనా

క॥ వెలయు పదునాల్గు భువనంబులలో
దులలేనిదొక్క పుణ్యనగరమీ
యిలనయోధ్య యనంద
మ్మల చెలికులజులకు నెల్ల ముఖ్యపురంబై.

వ॥ అప్పట్టణంబున

వైవస్వతమను వనగ జగంబుల వన్నెకెక్కెనొకడు
దైవసమానుడు దినకరాన్వయుడు ధరణీనాధుండు
ఆమహామహుని సంతతిబుట్టిన యవనీపతులందు
ధీమంతుడు యిక్ష్వాకుండనగా తేజరిల్లినాడు
అతనివంశమున నంబరీషుడును హరిశ్చంద్రవిభుడు
కుతలమెల్లబాలించిన వారలకుంతెత వైభవులు
వారియనంతర మినకులంబులో వన్నెకెక్కినట్టి

వడియరాజ చరిత్ర - (బుర్రకథ)

సారయశోగంభీరమూర్తి యా సగరచక్రవర్తి
ఏడుదీవులకు ప్రభునై భూతలమెల్ల నేలుచుండి
పాడిదప్పకను ధర్మమార్గముల పాలింపుచునుండి
సంతసమొప్ప సుకేశిసుమతియను కాంతలనిద్దరిని
సంతతిబడయగ బెండ్లియాడె భూకాంతులు మెచ్చగను
ఈగతి పెండిలియాడిన కాంతల నిద్దరి ప్రేమించి
భోగంబుల తులదూగుచుండె నా భూపాలోత్తముడు.

వ॥ ఇట్లు సకలజగంబుల ప్రశస్తంబుగా నేలుచున్న యా నరేంద్రచంద్రునకు పుత్రోదయంబు ప్రాప్తింపకున్న తన హృదయంబునకు ఖిన్నత్వంబుదోప సన్నిధింగల మన్నదొరలు మంత్రిపురోహితాది సభాసదులందరితో నిట్లనియె.

2 పాట - ఆదితాళము - ముఖారిరాగము

ప॥ మందాభాగ్యుడ - నందానూలు లేనివాడ ॥మం॥
ఇందిరేశుకరుణ - యెందూకో లేదాయె ॥మం॥

చ॥ సుతులు లేనివారి కిహపరంబుల - గతులు లేవటంచు
పెద్దలందురు - పతితుడంచు లోకుటెల్ల దిట్టగ - బ్రతికి
లాభమేమియా లేదు నాకిల ॥మం॥

కొందులాపురంబునందు వెలసియు సుందరాంగుడయ్య
స్వామిరాజును - సందియంబు లేక నేలు హరినాయందు
లేకపోయె నేమిగతి ॥మం॥

చ॥ తనయులు లేనిగేహము సుధారసమూనని పుష్పగుచ్ఛమున్
కనుగవ లేనిసుందరము కంఠసునాదము లేని పాటయున్

వినయవిహీనమౌ తపము వింతలుజూపని సత్కవిత్వమున్
రణమున బారుపందలు ధరాస్థలికెంతయు భారమయ్యెడిన్.

వ॥ ఇది నా నిశ్చయంబు మీ యభిప్రాయమేమని సభాసదుల నడిగిన నందు
రందరు ధర్మశాస్త్రజ్ఞులు లేచి సగరచక్రవర్తితో నిట్లనిరి.

సీ॥ ధనధాన్యములుగల్గి దానంబుజేయని
పరమనీచునికొంప పెరటిదొడ్డి
ద్విజుడయ్యు తనయింట దేవతార్చన లేని
బ్రాహ్మణు సదనంబు పశుల నెలవు
న్యాయవాదన లేని నరపతి కచ్చేరి
గాడిదలుండు చాకలి బిడారు
అన్నిసంపదలుండి హరిపూజగుడి లేని
గ్రామంబు దుర్గమ కాననంబు
గీ॥ క్షారజలములచేత నసహ్యమైన
తటిని నదిగాదు యముని వైతరణిగాని
బిడ్డపాపలు లేనట్టి గొడ్డువారి
ఇల్లు యిలుగాదు దయ్యాల వల్లకాడు.

వ॥ ఇట్లుబల్కిన ధర్మవేత్తల పలుకులన్విని బిడ్డలులేని కొరంతకై చింతి
ల్లుచు —

—: రగడ :—

అని చింతించి సుకేశిసునీతిని యనియెడి భార్యలతో
జనపతి మేరుధరాధరంబునకు చయ్యన నేతెంచి
భృగుమహర్షి పదపంకజంబులను పూజింపుచునుండ
తగనారాజుకు ప్రత్యక్షంబై తాపసపుంగవుడు

అవనీనాయక నిల్పుము నీతప మానందించితిని
అవిరళ తేజులు పుత్రులుగల్గుట కాజ్ఞయొసంగితిని
బాహుబలోన్నతు లుద్భవించెదరు భయము నొందబోకు
సివికపత్నులతోడ పురంబున కేగుమంచుబలుక
సంతసమొందుచు పత్నులతో భూకాంతుడు మునివరుని
మంతనమున గొనియాడుచు నేగెను మరలి పురంబునకు.

—: తో హ ర :—

నగరంబునకునుజని భూకాంతుడు
భృగుముసీంద్రు పాదములన్
మగువలతోడ భజింపుచునుండెను
మానక దా నిరతంబున్.

—: ర గ డ :—

ప్రతిదినంబున ప్రభాతమె లేచియు పణతులతోడుతను
అతిమోదంబున స్నానసంధ్యలను నాచరించి వేగ
భక్తితోడ భృగుమానిపాదముల భజియింపుచునుండి
శక్తికొలదిగా దేవతలందరి చక్కగబూజించె
గౌరిపూజ మహాలక్ష్మిపూజయును కామేశ్వరిపూజ
భారతిపూజయు సన్నపూర్ణకును పాదపూజజేశి
కనకసుమంబుల మరళీలక్ష్మిని ఘనముగ బూజించి
ధనధాన్యంబుల బీదసాదలకు దానములిప్పించి
ముందుగ శేషాచలవాసునకును ముడుపులుగట్టించి
అందముగా శ్రీశైల మల్లయకు నభిషేకము జేసి

గరుడాద్రికిజని నారసింహున్నకు గరుడ శేవజేసి
పరమప్రీతి శ్రీరంగనాయకుల పాదములర్చించి
స్థిరచిత్తంబున నూటాయెనిమిది దివ్యతిరుపతులను
పరమభక్తితోనున్న దేవతల ప్రార్థింపుచునుండ

సీ॥ కొంతకాలమునకు కులకాంతలిద్దరు
మాలుదాల్చి నిండి శుభదినమున
దేవతలునుతింప దినకర తేజుల
పుత్రవరులగనిరి పొలుపుమీర.

వ॥ అగ్రమహిషియైన సుశీలని యొక్క కుమారునింగనియె ద్వితీయపత్నియగు సుమతి వరదదియేపుర నిరుపమానసుందరులంగాంచె నిట్టియపురియందును మిత్రిలాభంబు గలుగుటచే వంశపవిత్రుండనైతనని నగరరాజేంద్రుండు సంతోషాంతరంగుండై పుత్రులకు జాతకర్మాదిక్రియలం జేయించి యుండవప్పుడు.

కం॥ బాలకలు బాలచంద్రుల
పోలిక నభివృద్ధినొంద భూపతి విద్యా
సీలుర గావింపగ వా
చాలతగల కవులబిలచి సఖ్యతవలికెన్.

సీ॥ అమలగుణగణ్యులార నా యనుగుసుతులు
సర్వకళల ప్రశస్తులై జగతి వెలుగ
జేయుచుంచు వచించి యజ్ఞనవిభుండు
భూమనాంబరముల దృష్టిబొందజేసి.

వ॥ ఇట్లు రాజపుత్రావేబునొందిన పండితులు కొలదికాలంబునందే నగర పుత్రులకు సమస్త విద్యలంగఱపి రాజుచే బహుమతులంబడసి చనిరంత

— : ర గ డ : —

పుత్రులగాంచి పవిత్రతనొందిన ధాత్రీశపుంగవుడు
శత్రులనెల్ల వధించిన పాపము చెడియుండుననుచు
ఘనతకెక్క హయమేధశతంబును గావింపగదలచి
మునివరోత్తముల బిల్పించి తన ముచ్చటదెల్పగను
విని ఋషులందరు సంతోషముతో విన్నవించిరిటుల
అనిమిషులందరు నానందింపగ హయమేధంబిపుడు
జననాథోత్తమ చేయబూనితివి చక్కగ నాలింపు
అవిరళమగు శుభలక్షణంబులను ధవళశరీరంబు
పవనజవంబునుగల సైంధవమును బట్టి తెమ్ము వేగ
సరియుతంబుగా దీక్షవహింపుము జన్నము చేయగను
తురఘోటకమును విడిచిపెట్టి త్రిజగంబులు తిరుగగను
తాపసు లీగతి విన్నవింపగా, ధరణీవల్లభుడు
ఓపికతో ముఖమాచరించుటకు, నుల్లాసంబునను
ధరిత్రిజాతి తురఘోటకంబపుడు భటులతో తెప్పించి
ముద్రరేఖలన్నియు వీక్షించియు మోదముతో నంతను
శుభముహూర్తమును నిశ్చయించి తనయులను రప్పించి
సభవారందరు వినగబల్కె నా సగరచక్రవర్తి
పుత్రులార నే జన్నము చేయగ బూనినానిపుడు
శాత్రవంతులై మీరీ కార్యము సలుపగవలెనేను

వ: అది యెట్లనిన

ఉ। ఈ మఖసైంధవంబు ధరణీతలమెల్ల జరింపుచుండ నను
ద్దామపరాక్రముల్ సరణినప్పుడు వెంబడిగాచి ఘోటకమున్

Scanned by CamScanner

ఏ మనుజుండుబట్టిన వధింపుచు నీగతి నెల్ల దేశముల్
నీమముదప్పకన్నిటిగి నేస్పన నీపురి జేర్పగావలెన్

వ॥ ఇట్లు కొడుకులంజూచి యడిగిన పుడమిరేనికి రాజనందనులందరు వినయ పూర్వకముగా నిట్లనిరి.

3 పాట - ఆదితాళము - బేగడరాగము

ఆలోచింపగ - నేలానీపీలీలా ॥ఆ॥
భూలోకామంతాట - బోయివత్తుమయ్యా ॥ఆ॥

(1) వేలుపులు ధరాదినాధులందరు - నేకమయ్యు - గ్రతు
హాయంబుబట్టిన - నేలపాలు జేశివత్తుమిక - నీ కేలచింత
జాలునింత ॥యాలో॥

(2) శూరులందరు జూచి మెచ్చగాను - ధీరాతజగమెల్ల - ద్రి
మ్మరివత్తుము - భూరివిక్రమంబునందరు ధ్వనిపోరగ్వే
జాలినట్టి కొడుకుల - తీరుదెలియ లేక భీతినొందెదు - మారు
మాటలాడబోకుమిక ॥ఆ॥

(3) కందులాపురమందూన వెలశిన - శిందురాజతయను
చిత్తామూననిల్పి - సందియంబును లేక ఘోటకంబును
సాగదోలుమేలుగల్గురాట్కుల - చంద్రతమ్మికంటి
గోత్ర వెంకటస్వామిరాజు నేలు శౌంగల ॥డాలో॥

—: ర గ డ :—

జనకామాతు సనుజ్ఞయొసంగిన జన్నపు గుఱ్ఱమును
జనపదంబులను దిగ్విజయించు బలసత్వము లొప్పగను
అనిమిషనాథులు వచ్చి తురంగము నష్టగించి రేని

ఘనబలంబునను తుడెమొండెములుగా ధరగూల్చెదము
చక్కగనీ మఖగాంధర్వంబును చెక్కుచెదరకుండ
నిక్కముగా నగరంబుజేర్చెదము నీపదంబులాన
అని కుమారులిటుబల్కిన భూపతి యాసమయంబునను
ఘనులగు మహానులతోడ యజ్ఞమును గావింపగబూని
సవనహయంబు నలంకరించియును చక్కనిఫాలమున
రవికులజుండౌ సువర్ణదళంబున వ్రాయించినబిరుదు
కట్టి కుమారులకప్పగింపగా కడురభసంబునను
పట్టుగ రాజకుమారు లశ్వమును పయనముగావింప
మఖగాంధర్వము బయలుదేరి పవమానజవంబునను
అఖిలజగంబులు దిరిగి పురంబున కరుగుదెంచు వేళ
నాకపురంబున నిర్జరోత్తముల నందరిరావించి
పాకవిరోధి భయంబు దోపగాబల్కె నీవిధమున

వ॥ నిర్జరోత్తములందరిన్ జూచి పర్జన్యుండిట్లనియె.

క॥ సగరుని జన్నపుగుఱ్ఱము
జగమెల్లనుదిరిగి పురికిజనుచున్నది యే
వగనైన దానిబట్టక
దగవిడచిన మనకు కీడు తప్పక కలుగున్

వ॥ ఇందుకు మీరలేమి సమాధానంబుజెప్పెదరని యడిగిన సుపర్వాణులా
మేఘవాహనునితో నిట్లనిరి.

సీ॥ సగరుడీ సప్తతంతువు సాగనేని
మిగుల బలుపెక్కి శతక్రతుండగుట నిజము

వ్రిధమున వీని జన్మంబు భంగపరుప
దిగులు లేకుండ మనకెల్ల నగవిరోధి

వ॥ ఇట్లు గీర్వాణులందరున్ బల్కిన నప్పల్కులకు సురేంద్రుండు సంతసించి

—: రగడ :—

క్రతుభంగంబును జేయదలంచియు కడు వేగంబునను
శతమఖుండు మాతలితో రథమును సరగున దెప్పించి
స్యందనమున దా నాశీనుండయి సత్వరంబుగోడ
క్రిందబోవు గుఱ్ఱమునుజూచి సంక్రందను డంతటను
రథము ధరాస్థలిమీదికి దించియు రాజకుమారులకు
కుధరవైరి దా నగుపడకుండగ గూఢవృత్తితోడ
డేగగువ్వ నవలీలగఁ బట్టిన రీవిడలిర్పగను
వేగముగాజను సవనహయంబును నెదిగి పట్టుకొనియె
పట్టినగుఱ్ఱము నిలపైనుంచక పాతాళంబునకు
గుట్టుగదీసుకపోయి నెవ్వరును గానిపోకుండగను
విపులతపోధనుడయ్యు సమాధిని విడువకయున్నట్టి
కపిలమహాముని చెంగట నశ్వము గట్టిగబంధించె
క్రిందనున్న భూనందనులందరు చెల్లాచెదురగుచు
ఎందుబోయె మనగుఱ్ఱంబిప్పుడు వెదకిచూడుడనుచు
ఎక్కడజూచిన గుఱ్ఱము పోపడి చిక్కక యుండుటచే
తొక్కులాడుచును బిక్కిరిచూపుల నిక్కిచూచుకొనుచు
అంతుదోచకను నడవులపాలై యార్భాటంబులతో
చింతల మునుగుచుండిరి రాజులు జిష్ణుడంతలోన

రాజనందనుల మోసము జేసి తురంగము దెచ్చియును
జేజేపెద్దర సాతలంబునను జేర్చిన పిమ్మటను
సాంధితో సురనాథుండప్పుడు స్వర్గలోకమునకు
జేరె రయంబున నిర్భీతుండై చింతలెల్లమాని

వ॥ ఇవ్విధంబున క్రతుసైంధవంబును పాతాళంబున కపిలమహర్షి చెంగటన్ బంధించి సురేంద్రుండు నాకంబునకుం జనియె. నిక్కడ సగరకుమారులు నగరాగారియంబులందును నగారణ్యప్రదేశంబులయందును వెతకి వెతకి హయంబుపోబడి గాన్పింపకున్న విస్మయచిత్తంబులతోడ దత్తరంబు దోప నిట్లని వితర్కించి రదియెట్టులనిన,

4 పాట - ఆదితాళము - ధన్యాసి

ఔరా యెంతో మాయగాడో చెను - ధీరులందరుండి
హయము బోయిన - దారిగానరైరి తోరు లెవరు ॥ఔరా॥

(1) కనుల యెదుట నడచుచుండి జిత్రముగా యదృశ్య
మయ్యెగుఱ్ఱమే - దోర్బలులు పలువతనము జేసి - శాంబ
రివలన దాచియుందురేమొ మన ॥ఔరా॥

(2) కందులాపురంబునందు వెలసియు కడుదయతో నయ్య
స్వామిరాజును - సందియంబులేక నేలు శ్రీగోవిందు డెరుగు
తురగమున్న మరుగు ॥ఔరా॥

— : రగడ :—

ముందరబోవుచున్న హయంబిపు డెందుబోయెననుచు
తొందరపాటున రాజకుమారులు చిందరవందరలై
దిక్కులన్ని పరికించిచూచుచును వెక్కసమందుచును
ఎక్కడజూచిన గానరాక కడు తొక్కులాడుకొనుచు

చెట్టులగుట్టల పరిశీలింపుచు గట్టులెక్కుచును
పట్టుదప్పకను కొండబిలంబుల బరిశోధింపుచును
ఈ చందంబున భూతలమంతట వెతకికాన లేక
రాచకుమారులు గుబ్బుపుపోబడి యోచన జేయుచును
ఎన్ని విధంబుల నాలోచించిన హేతువుగన లేక
అన్నదమ్ము లతిఖిన్నతనొప్పగ సందరుగుమిగూడి
మాయమయ్యె మనజన్నపుగుఱ్ఱం బేయుపాయమింక
వేయువిధంబుల నాలోచించిన నేమిఃదోచదయ్యో
జనకుడు శేయగబూనిన జన్నము సాగుమార్గమేది
మనకీయాపద దీర్పగజాలిన మహానియ్యుండెవడు

వ॥ ఇట్లు వితర్కించి

సీ॥ అధ్వర ఘోటకం బగుపడ లేదని
తండ్రి సన్నిధికేగ తగవుగాదు
సవనహయంబును సాధింపగా లేక
బ్రతుకుట వీరధర్మంబుగాదు
విసుగుజెందక పృథివీ స్థలి మనమెల్ల
చొచ్చిచూడనియట్టి చోటు లేదు
ప్రాణహింసకునైన బాల్పడి జన్నంబు
సాగింపకున్న యశంబురాదు

గీ॥ వీతి భూలోకమున లేదు వెతకి వెతకి
వెతలిజెందుట మనకెంతొ వెర్రితనము
నిక్కముగ భూతలంబును వ్రక్కలించి
హాయముపోబడి గాంచుట యవసరంబు

వ॥ ఇట్లు కృతనిశ్చయులై రాజనందనులు క్రిందు రేగి చాపచక్రగదాముసల ముద్గరాదిసాధనంబులతో ధరాతలంబు త్రవ్వించుటకు వలనుపడని కారణంబున

—: రగడ :—

మణిమయరత్న స్థగితయుతంబగు మకుటంబులు బెళికి
పొనుగుపడని కాంతులచేమించెడు భుజకీర్తులు దీశి
హాటకరత్న మరీచులచే జరలాడుచుండునట్టి
మేటికంకణాల్ కర్ణపత్రములు మేలుగసడలించి
కనకమయంబగు భూషణంబులను గ్రక్కునగరిగించి
వినుతికెక్కిన విశ్వకర్మలను వేగ మెప్పింపించి
క్షితితలంబు భేదింప నాయుధాల్ జేయగనిచ్చినను
అతిరయంబునను జేయగబూనిరి ఆయుధసంచయము
గడ్డపార గుద్దేలిచుట్టయునుగన్న సలికపార
దొడ్డసాధనంబుల నిర్మించియు తొందరపాటునను
రాచకుమారుల కప్పగింపగా యోచనచేయకను
భూచక్రంబును పగులగొట్టగాబూనిరి వారంత
అతలవితలసుతలంబు మహాతలమంటెట భేదించి
అతిరయంబుగా పాతాళంబునకప్పుడు జేరియును
జని ఘనపాతాళంబున వెతకిరి జన్నపుగుఱ్ఱమును
కడురయంబుగా బలిగేహంబున కలియదిరుగుచుండ
పుడమిరాపతులకు గానుపించె నొకపుణ్యతపోవనము
ఆవనమందు సమాధినిష్టయుం దమరియున్నయట్టి
దేవసమానుని కపిలాచార్యుని దిగ్గునపొడగాంచి

ఆ మహానియ్యుని ముందటనుండెనీ హయము నుపేక్షించి
తామసభావము లుప్పొంగగా ధరణీపతిసుతులు
చిక్కెను గుఱ్ఱమిదేంగ వీడె బలుటక్కరివాడయ్యా
ఎక్కడికేగగ వీలులేక ముని వేషము దాల్చుచును
కన్నులమూసుక మౌనీంద్రునివలె ఘట్టిగగూర్చొనియె
ఇన్నరాధముని జంపివేయవలె వీరరసంబునను
ఇటువలెనందరు ఖడ్గహస్తులై జటిలుని పైబడగ
చెటులరవంబులు కర్ణపుటంబులు జీలిపోవుచుండ
నిశ్చలమైన సమాధినిల్పి ముని నేత్రంబులు దెరచి
దుశ్చరితాత్ముల రాజకుమారుల రూక్షేక్షణములను
నిప్పులుగ్రక్కెడి కన్నులమంటలు నిండి వెల్గుచుండ
గుప్పునజూచిన బూదికుప్పలైకూలిరి భూస్థలిని

వ: ఇట్లు బూడిదకుప్పలైన యప్పుడమిరేనికుమారుల దుడుకుతనంబునకు నెదనురేగిన తామసంబువీడక కపిలాచార్యుండు రాజనందనుల నిట్లు శపియించె

చ: విపుల తపోసమాధిజలియింపవి నాపైదాడిరేగి నా
తపవిఫలంబు జేసితిరి ధర్మమెఱుంగక మీరు ముందరన్
కృపణగణంబుపోలిక నికృష్టతభూమిని దప్పువారలై
నృపకులవృత్తులన్విడిచి నీచులబుట్టుదురంచు బల్కియున్

క: ఇటుల శపించి మునీంద్రుడు
చటుల తపోనిష్టబూనె సగరుండిచటన్
గటకటపడుచు తురంగం
బిటకింకను రాకయున్న హేతువదేమో

వ॥ అని మరియు

5 పాట - ఆదితాళము - ముఖారి

అక్కటా యజ్ఞాశ్వమునుగాని - యరిగినట్టికుమారులందరు
రారుగా - కాలము మీరెగా - బాహుబలమున మఖ
తురంగముబట్టినట్టి ధరాతలేంద్రుల - గెల్చిరో - హతులై
నిల్చిరో ॥అ॥

ఘోరకాంతారంబులందున - దారిదెలియక దుర్గములలో
దూరిరో - కడు వేసారిరో ॥౨॥

కందులాపురి వాసుడగు హరికరుణనా పై లేదు కొడుకులు
వత్తురో - అనిలో జత్తురో ॥అ॥

—: ర గ డ :—

ఘనబలులందరు నాకుమారకులు క్రితుహయంబు వెంట
జనిరిక నేమియుపాయముగల్గెనో చయ్యన రారైరి
భూరిబలాఢ్యులు వాజినిబట్టిన పోరగజాలకను
ధారుణి పైబడి మరణమొందిరో తథ్యముగానిపుడు
జేయుచున్న మరణమొందిరో తథ్యముగానిపుడు
శేయుచున్న హయమేధము భంగముజేయుటెట్టులింక
వేయువిధంబుల నాలోచించిన నేమిదోచదాయె
అవనీయకు డీగతిచింతిలి (అగ్రమహిషియైన
యువిదను కేశినిపట్టికిగల్గిన నున్నతబాహుండు
అంశుమంతుడను పౌత్రకులోత్తము నప్పుడురావించి
వంశపావనా దెల్పెద నీకొకవార్తను వినవయ్య

అశ్వమేధయాగంబును నేనిపుడాచరింపబూని
అశ్వము వెంబడి నీ పినతండ్రులనంపితి రక్షణకై
ఎంతో కాలముజరిగెను వారల కెదురుజూచుచుంటి
అంతు లేదు మఖమాగిపోయెనే దన్యాయంబుగను
కులవర్ధన నీ వేగిజగంబుల గుఱ్ఱముగన్నచోటు
తెలియగాంచి మఖసైంధవంబు నిటుదెమ్మనిపల్కెనను
అంశుమంతుడలరారి రయంబున నవనీనాథునితో
ధ్వంసము జేసెద శత్రుల నెల్లను దోర్బలమొప్పగను
హయముదెచ్చి నీపాదంబులకడ నప్పగించువాడ
భయముజెందకుము నీపదంబులకు ప్రణతులు జేసెదను
ఆశీర్వాదములిచ్చి పంపుమన నతిమోదంబునను
భాసురకీర్తిని బొందుమనుచు తనపౌత్రుని దీవించి
పయనము జేసిన నంశుమంతుడును భావమురంజిల్ల
రయమున నేగదలంచి పయనమై రాజకుమారుండు

వ॥ అంతనబ్బాలుండు

సీ॥ తాతకలవంది తల్లి పాదముల కెరగి
బుద్ధిపూర్వకముగ గురువృద్ధులకును
పాదనతులనొనర్చి శుభంబుగలుగు
పొమ్మనెడి దీవనలబొంది పురము వెడలి

—: రగడ :—

పయనంబయ్యెటు నంశుమంతుడును భావమురంజిల్ల
రయమున నేగె హయంబునుజూడ ధరాతలమంతటను

అంగసింధు బంగాళకళింగము లాదిగాగనున్న
వంగలలాట కర్నాట మరాటము వరకాంభోజమును
చూళకాశ నేపాళ దేశముల శోధింపుమదిరిగి
పాండ్య పుళిందక యూశకొంకణము బర్బరములజూచి
ఈగతి నేబదియారు దేశముల నెల్ల బరీక్షించి
యాగపుగుఱ్ఱముగానక భూవలయంబు నెల్ల దిరిగి
కారణమేమియుదోపక దానొక కానకంబుజేరి
దూరదర్శకునిభాతిగ యోచన తోరంబుగజేశి
దిక్కులన్ని పరికించి కాంచె దానొక్కబిలంబప్పుడు
చక్కగజూచి నఘాతంబప్పుడు జాలపరీక్షించి
ఈ కుహరంబును దప్పిన వారిపుడెందుఁబోయిరనుచు
రాకుమారకుండంతట నాకుహరంబునబోదలచి
ఓపికతో వివరంబునదూరి జవోన్నతవృత్తిగను
చూపరులద్భుతమందగ నాతడుజొచ్చె రసాతలము
అటుపాతాళముఁజొచ్చిచూడగా నంతుమంతునకును
జటిలునిముందరనున్న తురంగము చక్కగగన్పడియె
కన్నులపండువుగా ఋషిమౌళిను గానుపించినట్టి
జన్న పుగుఱ్ఱము నవలోకించియు సంతసమందుచును
హాయముదగ్గరకు నేఁగుదెంచి తానటునిటుజూడగను
భయమందోప గనుపట్టినబల్దిశల భస్మపురాసులును
బూదికుప్పలనుజూచి భయంబున భూపనందనుండు
ఏదిహేతువని కొంతప్రొద్దునకు నిట్లువితర్కించె

వ॥ బుద్ధిని వాచాస్పతికిసైన నారాయణుండు దీర్ఘదర్శకునిపాలో[illegible] కం
నాలోచించి ఇట్లని నిశ్చయించె.

క్రితుభంగంబొనరింప నింద్రుడు మహాగర్వాంధుడై శాంబరిన్
గ్రితుఘాటంబునుబట్టి తెచ్చియిచటన్ గట్టింప మాావార లు
ద్ధతులై దెబ్బయొకింత లేక, శరసంధానధ్వనుల్ శేయనీ
యతిశాపంబున బూదికుప్పలయిగీయర్థంబు నిక్కంబగున్ వ॥

వ॥ నేనట్లు శేయక మస్కరించుకొని పాదంబులకు నమస్కరించి శ్రేయస్క
రుండనయ్యెదనని కపిలమునీంద్రుని చెంగటకున్ జని యా మహాపురుషుని క
పాదంబులకు నమస్కరించి చేతులుజోడించి

6 పాట - ఏకతాళము - శంకరాభరణం

ప॥ దయగనుమయ్యా - తాపసవర్యా ॥ద॥

అ॥ భయరహితుజేయు పావనచర్యా ॥ద॥

మి॥ నియతిదప్పినట్టివారలందరు - నీకన్నులమంటలంటికూలిరి
పైదుర్గతిబొందిరి గ్రితుభంగమునకు మూలమైరి ॥ద॥

(1) పశివాడను నీ - పాదభక్తుడను - రశికుడగాను దురాగ్రి
మందకు ॥ద॥

మి॥ కసుమాలముబాపి సత్కృపామతి - కామితార్థముల
నొసంగి బ్రోవుము-రశికులెన్నగా ప్రసన్నమిడు - మారా
డబోకు వేడుకొందునీ ॥ద॥

(2) ధరను కందుల్పాపురమున వెలశిన - సరశిజనేత్రుని గురు
తుగనమ్మియు ॥మి॥ నిరయంబునుబొందని నీ -సరియెవ్వరు
గలరీయిల - వరములొసగు టి. వెంకటస్వామి రాజపాలిత॥

కం॥ బాలుడ నీపద చింతా
లోలుడనగువాడ నవ్విలోకించి దయన్
బాలించి క్రతుహయంబును
దాలిమితో నిచ్చి నన్ను తరలింపగదే

వ॥ ఇట్లు బహుభంగులని ప్రార్థింపుచున్న నమ్మునీంద్రుండు దయార్ద్ర హృదయుండై సమాధిజాలించి కన్నులుదెరచి ప్రాలనున్న రాజకుమా రునింజూచి యిట్లనియె.

సీ॥ పలువతనమున మీవారు భస్మమైరి
నేరుపరివయ్యె నాచిత్త మెరగినీవు
ప్రస్తుతి యొనర్చినాడవు భయపడకుము
హయము గొనిపొమ్ము నాయాజ్ఞయయ్యె నీకు

—: రగడ :—

కపిలమునీంద్రుని యాజ్ఞబొంది దానపుడు రయంబునను
అపరిమితానందంబున ఘోటమునంటగట్టియున్న
కంభము జేరి హయంబును విప్పియు క్రమ్మరించె వేగ
సంబరమున దనపట్టణంబునకు జనియె ముదంబునను
జని క్రతుదీక్ష వహించియున్న యా సగరుని ముందరను
వినయ మొప్పగా సవనహయంబును నేర్పుగనిల్పగను
చూచి నరేంద్రుడు సంతసించి కడు చోద్యంబందుచును
ఏ చందంబున దెచ్చితివన్నా నీ హయమిచ్చుటకి
అని తన మనుమని బుజ్జగింపుచును ఆనందముతోడ
జననాథుడు హయమేధయాగమును సాంగోపాంగముగా

జేశి మునీంద్రుల దృష్టిపరచి వారిసేవారతుడగుచు
వారిగపాత్రునిబింబంచి సభవారందరుజూడ
అంశుమంతునకు రాజ్యమొసంగియు నవనీనాథుండు
సంశయరహితుండై స్వర్గమునకు చయ్యన నేతెంచె

వ॥ అనంతరంబున

మ॥ సగరక్ష్మావరనాథుడీవిధమునన్ స్వర్గంబుజేరంగ ధీ
రగుణాస్వాంతుడు నంశుమంతుడిలకున్ రాజయ్యె సన్మార్గ
తగవున్దప్పక రాజ్యమేలుచును బాతాళంబులో మౌని క
న్నగతో మాడిన పిన్నతండ్రులకునై స్వాంతంబునన్వ్రక్కుచు

క॥ నాకనదినిద్దెచ్చెద భూ
లోకంబున కనుచు విషయులోలుండగుటన్
ఆ కార్యము నెరవేరప
లేకవగన్ప్రగిలినాత డిలమృతుడయ్యెన్.

—: రగడ :—

అతనిసుతుండు దలీపుడు బాహుబలాధికుండు ఘనుడు
అతులితమైన తపంబునుజేసె సురాపగదెచ్చుటకు
కడుశ్రమనొంది దలీపుడు భూమికి గంగను దేలేక
పుడమిహితుండయి స్వర్గలోకమును బొందినపిమ్మటను
వానిసుతుండు భగీరథుండు రఘువంశోద్ధారకుడు
పూనికతో తపమాచరింపగా బూనిరయంబునను
సీతనగప్రాంతంబుజేరి నాసీనుండయ్యెపుడు
ఆతపత్రమహావాతంబుల యలమటకోర్చియును

సత్తపంబు దా నాచరించె మునిసత్తము లెన్నగను
అత్తరి వానితపంబుఁజూచి మది కచ్చెరువందుచును
అంబరవాహిని సంబరంబుతో నప్పుడె యేతెంచి
గంభీరధ్వనులుప్పతిల్ల నరపుంగవుతో బల్కె
ఏమిఫలంబును గోరిఘోరతప మిట్టుల జేసెదవు
నీమముతో దుత దెల్పుమన్న ధరణీపతి యిట్లనియె
పరమపావనీ మా ముత్తాతలు పాతాళంబునను
గురుతెరుంగకను కపిల మహాముని కోపాగ్నులచేత
బూదికుప్పలై పోయిరి వారికి పుణ్యగతులు లేవు
నీదయచేత పవిత్రులుగావలె నిక్కముగా నిపుడు
వారిమీద నీవారిబారగా వైకుంఠంబునకు
జేరుదురంచు దలంచి నీపద స్మరణ జేయుచుంటి
అని యీరీతిగ ప్రార్థనజేసిన యా భగీరథునకు
మనమున సంతసమంది వియన్నది మక్కువతో బలికె
జనుమికనీవిపు డేగెదె తుబలి సద్మంబున కేను
అనుమానింపక పొమ్మన సంతసమంది ధరావిభుడు
జనియెను పాతాళంబుజేరగా సత్వరమొప్పగను

వ: ఇట్లు భగీరథుండు గగనధునియనుజ్ఞవడసి రసాతలంబునకేగి వియన్నదీ రాకకై వేచియుండెను

—: రగడ :—

అంతట గంగానది స్వర్లోకమునందు బయలుదేరి
అంతులేని జలపూరంబులతో అతిరభసంబునను

భూలోకంబున కేగుదెంచె సురపుంగవు లెన్నగను
ఆలోశంభుడుజూచి తరంగిణి నడ్డగింపదలచి
బలవంతంబుగ తన శిరంబునను బట్టికట్టివేయ
నిలువగజాలక కొంత్రప్రవాహము యిలపై కేతెంచె
సగరకుమారులు త్రవ్వినబిలమున చయ్యనదూకుచును
భుగభుగనిస్వన ముప్పతిల్లగా బోయెరసాతలికి
వచ్చినగంగను జూచిభగీరథు డచ్చెరువందుచును
అచ్చపుభక్తి నుతింపుచునుండెను ఆనందంబుగను
పాతాళంబున కేగినగంగ యపారజవంబునను
భూతికుప్పలై యుండినసగరుని పుత్త్రులపైబారె
పరమపవిత్రంబగు గంగానది బారినంతలోన
నరపతులందరు దివ్యదేహులై నాకపురంబునకు
చక్కగనేగియు స్వర్గభోగముల జొక్కుచుండిరంత
మక్కువదీర భగీరథుండు తన మందిరమున కేగె
సగరకుమారులు త్రవ్వుటచేతను సాగరంబనుచు
జగతీస్థలిలో పండితులందరు చాటుచున్నవారు
ఆ భగీరథుని వంశమునందున నవతరించినట్టి
వైభవోన్నతులు వడియరాజులని వన్నెకెక్కినారు
కపిలమహాముని శాపదగ్ధులా కారణంబుచేత
ఇపుడీరాళ్లను మన్నుద్రవ్వుకొను హీనవృత్తిగలిగె
ఇనకులంబునను రామచంద్రు డుదయించినందువలన
తనగోత్రంబినకులగోత్రంబని దనరియున్న కతన

వడియరాజులకు యినకులగోత్రము వరుసగనుండుటచే
పుడమిని రాఘవు సంతతిబుట్టిన పుణ్యాత్ములు వీరు
సూర్యవంటిపులి తమ్మిశెట్టిబల శూరులురాతులన
పర్యాయముగా ఘనబిరుదంబుల బడగినట్టివారు
ఇనకుల గోత్రులు వడియరాజులకు యింటిపేర్లుగలవు
ధరలో భూరియశంబును గాంచిన తమ్మికంటివారు
వరబలాఢ్యులని వన్నెఘటించిన వల్లెపువారలును
బత్తులవారు చల్లావారని బరగుచుందురిలను
దొడ్డకీర్తి నార్జించిన ధీరులు గొడ్డేండ్లావారు
వీరివంశములు వేరువేరుగా వివరించెదనిచట
బత్తులవారుదయించినచందము బాగుమీరవినుడీ
చిత్తమలర గొడ్డేండ్లవారి కులశీలము జెప్పెదను

క॥ శ్రీకరమై లోకంబుల
శేఖరమై బుధమునీంద్ర సేవాన్వితమౌ
వైకుంఠపురికి నేగెను
నాకమునీంద్రుండు భృగుడు నయగుణహితుడున్

వ॥ ఇట్లరుగుదెంచిన భృగుమునీంద్రుండు సపరివారసమేతుండైయున్న శేష
శాయింగని గిమ్మనక హుమ్మని కాలితోదన్నిన

—: ర గ డ :—

భగ్గుమండుచు కాలదన్నగా పద్మనాభుడపుడు
దిగ్గున లేచి పదంబుబట్టుకొని దీనతదోపగను
సాదరముగ పదపంకజమొత్తుచు సన్మానింపగను

కం॥ చోళరాజభార్య సుందరి యొకనాడు
గోవు బితుకనెంచి కుండపాదుగు
కోమిమూడ వందుదుగ్ధంబు లేకున్న
మందగాచువాని మందలించి

వ॥ అంగాపరితో నాకుశీల యిట్లనియె.

క॥ ఈ ధేనువు చన్నులలో
లేదయ్యెను క్షీరధార యేమికతంబో
యేదారి కోచదిక నీ
మీదిదేయూ తప్పు నిన్ను మోపగవలయున్

వ॥ అని ఖండితంబుగాపలికిన మందగాపరి వసులపోదోలి పొంచియుండ
కొంతటా గొండపై పుట్టకడకు వెళ్ళుచున్న గోవు వెంట జాగరూకుండై
కనిపెట్టియుండు సమయంబున

క॥ సదమలమతి నేగిన యా
మొదవు ధరాగ్రమున కెక్కి ముందటివలె నా
పొదుగున జేపిన దుగ్ధము
బిదుకంగా జూచి భటుడు బింకముతోడన్

—: రగడ :—

కొండమీది వల్మీకంబందున నుండెడి శ్రీహరికి
దండిగ దుగ్ధము బిందుచుండగా తప్పుకపేక్షించి
గోవులకాపరి తామసంబుతో గొడ్డలి పైకెత్తి
అవును కొట్టదలంచిన విష్ణుండడ్డముగా నిలువ

జాగ్రత్తగా చదవండి

ధేనువుగొట్టిన దెబ్బతప్పి శ్రీశివుని ధంతిరము
పూనికతో మతి వరిక్కలింపగా పొంగెను రక్తంబు
రుధిర మొలక హరి కన్నులవిప్పియు రూక్షముగా జూచె
సుధరంబున బడి చచ్చె ఘాతకుడు గుండె మోదుకొనుచు
పిమ్మట ధేనువు మత్తింపుచు నగరమ్మున కేగగను
అమ్మహీధవుడు చోళరాజగని పాశ్చర్యముతోను
గోవు వెంటజని భూతలనాథుడు గొండపైకి నెక్కి
సావధానముగ గాంచె పుట్టలో చక్కని శ్రీహరిని
ఆ పరాత్పరుని జూచి భక్తిచే నంజలి ఘటియించి
సాపరాధుడను మన్నింపుమనను సర్వేశ్వరయనిన
వెక్కసమంగుచు కోపగించి నీ వెంత మదాంధుడవు
పక్కమున్నదవు దైవద్రోహివి పాపుండవనుచు
నీ పరిచారుడు చేసిన నేరము నీవు భరించవలెను
శాపమిచ్చితి పిశాచముగమ్మని చక్క గుడికను
ఖండితంబుగా బల్కినట్టి శ్రీకాంతుని పదములను
దండప్రణామము లాచరించుచును ధాత్రివరోత్తముడు
ఏమితప్పు నే జేసితినయ్యా యెరుగరాదు స్వామి
తామసంబునను శాపమిచ్చితివి తప్పదింకనాకు
నిరపరాధినగు నన్ను క్షమింపుము నీపద సేవకుడ
నెరవుజూపు నీవిచ్చిన శాపము దీరెటుయిక కెట్లో
జగతి పాదంబులబడి శివక వినుతి చేయుచున్న
ఆజగతీపతి జూచి కరుణచే హరియిట్లు వచియించె

ముందు కాలమున మీవంశంబున సుందరాంగివొకతె
పొందుగనుద్భవమందు నాకు యాపొలతినొసంగెదను
పసిడికుండల కిరీటంబులతో పటుభుజకీర్తులతో
పసుపుగుడ్డలతో పద్మావతియను పణాతి నిచ్చి వేగ
సంతోషముగా పెండ్లిజేశెదను సర్వులు మెచ్చగను
అంతట నేను కిరీటముదాల్చిన యాక్షణంబులోన
దీరిపోవు నీశాపంబనుచును దేవదేవుడప్పుడు
వారుజూడగా మాయమయ్యె భూవరుడు పిశాచంబై

వ॥ ఇట్లు చోళరాజేంద్రుండు హరిశాపవశంబున పైశాచంబై పూర్వపెద్ద ఘోరాటవులన్ జేరిన వతని పుత్రుండగు రాజేంద్రచోళుండు రాజ్యాభిషిక్తుండై ప్రజముపాలనంబుశేయుచు నొక్కనాడు.

సీ॥ నవరత్నములను మక్కువతోడ జెక్కిన
మకుటంబుజేయింప మదిదలంచి
సఖులతో మంత్రులు సామంతులనుగూడి
శిల్పకారకులను జే బిలచి
తనకుగావలయు భూషణములన్నియు దెల్పి
కనకరత్నంబులు ఘనతనిచ్చి
జరిబుటాల్ వేసిన శాలువల్మొత్తెంపు
హారముల్ వారికి యరణమిచ్చి

గీ॥ రాజరాజేంద్ర చోళదిగ్గాజ వినుతి
ఘనయశోసాంద్రయనుచు మాగధులు బొగడ
కొలువుకూటంబునందున వెలుగుచుండి
శిల్పవరులను జూచి రాజేంద్రుడనియె

క॥ రచన ప్రౌఢిమసుధాంధస
నిచయము మెచ్చంగ మీకు నేర్పడలిర్పన్
రచియింపుడు భూషణముల
సుచరిత్రలు మీకు రాని చోద్యము గలదే।

వ॥ ఇట్లు సబహుమానపూర్వంబుగా బంపిన యానృపోత్తముని సన్మానంబు నకు మా సాబత్తులు సంతసించి కొలదికాలంబునందే కిరీటంబును కర్ణ కుండలంబులను భుజకీర్తులును మణిమయహారంబులును విచిత్రంబుగా నిర్మించి రాజేంద్రచోళభూపాలుని సన్నిధికిం దెచ్చియిచ్చిన నమ్మహా రాజు వారికి కోరినయగ్రహారంబులను భూషణాంబరాదుల నిచ్చి దృప్తుల జేసి పంపిన

— : రగడ : —

తెచ్చిన సొమ్ముల నచ్చటివారలు మెచ్చుకొనుచునుండ
అచ్చటగలడొక తుచ్ఛపు మంత్రి మహాదుర్మార్గుండు
వ్యాసుండను నామంబువాడు బలుదోషాకరుడతడు
ఆ సొమ్ములను బరీక్ష జేసి యిట్లనుచు బల్కెనపుడు
రాజకులోత్తమ చూచినావె యీ రత్నకిరీటమున
నీ నిజవంశపు వారల నృత్తులు నిర్మించిరి యిచట
చండా నక్షత్రంబులు సూర్యుడు చంద్రుడనుచు దెలిపి
బండకు గొట్టె సాధనంబులను బాగజూపినారు
మీ ముత్తాతలు సగరకుమారులు మేదిని భేదింప
చామీకర మకుటంబులాదిగా సకలభూషణములు
వరుసగదీసియు కరుగబోశి ధర వ్రక్కలించుటకును
నరవరులప్పుడు హేమకారకుల బిరబిర రప్పించి

గన్న చుట్ట తట్ట గడ్డపారలను ఘనమగు గుద్దలిని
మన్ను ద్రవ్వుటకు సలకపారలను మక్కువ జేయించి
పుడమిస్థలమును వ్రక్కలు జేసిరి భూబలాధికులు
కడుచిత్రింబుగ నారసాతలము గానుపించునటుల
ఆ పనిముట్లను దీర్చి నిన్ను బరిహాసము జేయుటకు
భూపనందనా మాసాబత్తులు పూని చేసిరయ్యా
ఇనకులమందున బుట్టిన మిమ్ముల హీనముగా జూచి
కనుకావరమున మాసాబత్తులు కల్పించిరి రాజ
వ్యాసుండీగతి గొండెపుమాటల పూసగుచ్చినటుల
వేసరకుండగ దెల్పిన భూపతి విహ్వలచిత్తమున
రోషముగల్గియు కన్ను లెఱ్ఱగా జేసి యిట్టులనియె
సైనికులందరి జూచి మీరిపుడు చయ్యన నేతెంచి
పూనికతోడుత మాసాబత్తుల పురములోన వెదకి
అరమరలేకను చిన్న పెద్దలని అనుమానింపకను
కరకుగల్గు గొడ్డండ్లతో వారిని నరికివేయుడనుచు
ఘట్టియనుజ్ఞ యొసంగిన సైనికు లట్టహాసమునను
పట్టుగ మాసాబత్తుల నరుకగ పరుగులాడుచుండ
వారలు దూరము బారిపోయి పగవారు జొచ్చకుండ
తీరిచి రప్పుడు నయస్థాంతమున దిట్టముగా కోట
వ్యాసుండంతట మాసాబత్తుల మోసవిధంబుగను
దేశముదాటగ వెళ్లగొట్ట నేదీ యుపాయమనుచు
వాని కాంతతో నాలోచించిన వారల మర్మంబు
నేరుప యూరుకచత్తను వేసియు నిప్పంటింపగను

సూటిదప్పకను వ్యాసుని యోచన పాటికివచ్చుటచే
కోట దగ్ధమై మాసాబత్తులు దాటిపోయిరట

వ॥ ఇట్లు పరాభవంబుగాలిపోయిన వాలుదెలకి యేలాగనో ప్రాణంబులు దక్కించుకొని నౌకలకున్ జిక్కక పారిపోయి నరసంచారంబులేని సాగరంపుదీవులలో కొంత కాలంబు నివశించియుండిరంటట

క॥ వ్యాసుని యుపకారంబున
దేశంబును విడచిపోయి దీవులపాలై
మాసాబత్తులు వేరొక
వేషంబుల బొమ్మలాట వేయుచువరుసన్

7 పాట – జుల్వ – బెహాగ్

తెంపుగ భూస్థలి వడియరాజును జంపెడి మార్గంబేది
యింపుగ నాలోచింపుడు మీరలు యీక్షణమందున జేరి।
మారు వేషములు వేసి రయంబున – చోళునిపట్నము జేరి
నేరుపుమీరగ బొమ్మలాటకు లేరున జేసెదమోరి ॥ తెం॥

మంతుకెక్క జగమంత మెచ్చ రామాయణ మాడెదమంచు
వింతయైనబొమ్మల జూపింతము విస్మయమందుదమంచు।
కందులాపురినిగల రామునిదయగల్గిన మనపనిదీరు
తొందరగా నల్లమందును బెల్చిన మ్రింగుదు రెందులబోరు।
॥ తెంపుగ॥

—: ర గ డ :—

చోళరాజరాజేంద్రుని నగరముజొచ్చి ముదంబుగను
తాళమృదంగ నినాదంబులగీతంబులు బాడుచును
ఆటలనాడుచు కొన్నిదినంబుల అటునిటుగాజరిపి
మేటియైన రాజేంద్రుని కొల్వుకు మెల్లగనే తెంచి
ఆనందముగా పాటలుబాడిన అవనీపతియంత
మానసంబునను సంతసమందుచు మన్ననలును జేశి
ఏనాటకముల వాడుకజేశితి రింపుగనాడుటకు
పూని తెలుపుడన వారలెల్ల నుప్పొంగుచు నిట్లనిరి
రామాయణము సుసప్త కాండములు రంజిలనాడెదము
మీమనంబునకు మెప్పుగల్గగా మేదినీశయనిన
ఆదరమున శ్రీరామాయణకథ నాడుడనుచుబలుక
మోదముతో డుత మాసాబత్తులు మొదులుబెట్టిరంత
బాలాకాండ మయోధ్యకాండమును పద్ధతిజెడకుండ
మేలుగ నారణ్యకాండంబును మెప్పొదప్పకుండ
అంతట కిష్కింధాకాండంబును ఆడినపిమ్మటను
సంతసవార్ధిని దేలుచుండె భూకాంతుడంతలోన
సుందరకాండము మొదులుబెట్టి నల్లమందుబాగబరచి
అందరుగూర్చొని యున్న వేళ నిప్పంటించియుజనిరి
పుడమిబ్రద్దలై ప్రేలి యందుగల భూవరనందనులు
అడుగుదాటకను హతులైపోయి వడియరాజులెల్ల
తప్పిపోయి పరుగెత్తినవారే యిప్పుడున్నవారు
గొప్పకులంబని తెలియక మన్ననగోలుపోయినారు

ఆకాలంబున మా సాబత్తుల హాత మొనరింపగను
ప్రాకటముగ తలపెట్టినవారే బత్తులవారనగ

సీ॥ వారిలోనతప్పి జాం ప్రాణంబుల
మిగిలియున్నవారు జగమునందు
రాచవృత్తిమాని నీచంపుపనులచే
గడుపుచుండ కొంతకాలము గ

క॥ కలకాల మిట్లుజరుగగ
ఇలకునులాంగూల గజపతీంద్రుడు రాజై
నళినాప్తకులము ధరలో
జెనువాలగనేలె రాజచంద్రులు మెచ్చన్

—: ర గ డ :—

ఆతనికి కపిలేశ్వరుడనగా నొకసుతుడుద్భవమయ్యె
అతులబలాఢ్యుడు శతమఖసన్నిభు డనగా బేరొందె
కపిలేశ్వర గజపతిరాజేంద్రుడు కటకపట్టణమును
విపులయశోనిధి రాజధానిగా నేర్పడగా జేసి
ఎల్లదేశముల నేలుచుండె ప్రజలెల్లనుల్లసిల్ల
సల్లలితంబుగ ధర్మమార్గముల సరణిదప్పకుండ
ఉర్వీపతియగు నతడుగాంచె పురుషోత్తమగజపతిని
పర్వతభేది కుమారుని మారునిపరిహాసించువాని
కపిలేశ్వరుని యనంతరంబునను ఘనులరుదందగను
నిపుణుడయ్యు పురుషోత్తమ గజపతియేలె ధరాతలము

వైరులగుండెలు పిండిపిండిగావడి మోదింపుచును
ధీరవరుండని పేరుగాంచె రణశూరులు మెచ్చగను
వడియరాజులకు వన్నెదెచ్చెనా వైభవోన్నతుండు
పుడమి నుదయగిరి దుర్గమువరకును భూమి నేల్ల యేలె
ఆపురుషోత్తమ గజపతిరాజుకు అసదృశమారుండు
రూపవరుండగు కొడుకుదయించెను చూపరులెన్నగను
వీరరసంబున త్రిపురపురాంతకు గేరుకుమారునకు
వీరప్రతాప రుద్రగజపతీ పేరుబెట్టిరపుడు

వ॥ ఇట్లు దినదిన ప్రవర్ధమానుండై పెరుగుచున్న ప్రతాపరుద్ర గజపతి రాజేంద్రుండు కతిపయదినంబులకు యవ్వనాంగుండై సర్వవిద్యా సంపన్నుండైయున్న తక్కుమారునకు భూవరిపాలనంబు శేయ పట్టాభిషిక్తునింజేసి పురుషోత్తమ గజపతీంద్రుండు యింద్రలోకంబునకుని జనిన

శా॥ రాజుల్గిమ్మన లేక కానుకలతో రాజత్కరాంభోజులై
తేజంబుల్దిగనాడి పాదనతు లందీయందకన్నిల్వ ని
భ్రాజత్కీర్తి ప్రతాపమూర్తియగుచున్నాభలించెనా కౌశసుల్
జేజేబెట్ట ప్రతాపరుద్రగజరాజేంద్రుండు లోకంబులన్

—: రగడ :—

ఘనపరాక్రమముతో డ రాజులను కదనంబున గెలిచి
జనవిభుండు దూపాటిసీమగల జనపతులందరిని
పట్టిగట్టి గోపన్నవడయుని ప్రభువునుగా వింప
పట్టుగనాతడు కంభముశీమన పన్ను వసూల్ జేశి
అవనీనాథున కంపకున్న నతడాగ్రహమందుచును
రవికులోత్తముడు వానిబట్ట రారాజనుబంపించె

రాజరాజు గోపన్న వడయరును రయమున బట్టింగ
తేజ ల్లుచును కంభముసీమకు దిగ్గున నేతెంచె
చేశినతప్పుకు వడయరు కంభము చెరువులోననున్న
వేశిలోశ్చయమునందుదాగె తన నెవ్వరెరుగకుండ
అమరుగంతయు తెలిసిగజేంద్రుండప్పుడె యేతెంచి
తామసంబుతో కంభము చెరువుకు దట్టముగానున్న
కట్ట నెల్ల తెగగొట్టించియు తాగా్రవంబున కేగి
పట్టుకొనియె గోపన్నవడయరును బాహుబలంబునను
అంతటనాతని బంధనాలయమునందు నుంచబనిచి
సంతసమొప్పగ బయలుదేరి జగమంతట దిరుగుచును
కొండవీడు కర్నాటకటకమును కొండేపల్లెయును
గండుమీరి నాగార్జునకొండయు కంభం మెట్టులను
ఉరవకొండ శ్రీరంగపట్టణము పుమ్మత్తూరులను
సిరిపురంబు నెల్లూరు రాయగిరి చిత్తూరుల నెల్ల
గండికోట శివసముద్రంబు నాగార్జునకొండయును
దండిదుర్గము కతేవరము బలదర్పమువిూరగను
జల్లిపల్లెయు వసంతగిరింద్రియు చక్రనితంగేడు
ఈ దేశంబుల నెల్ల నేలె ధరణీపతులెన్నగను
సాధుజనంబుల సంరక్షించెను బాధలు లేకుండ
పండితులందరి కగ్రహారములు భక్తితో దనాగ
రాణనుగన్న ప్రతాపరుద్ర గజరాజేంద్రునికీర్తి
భూనభోంతరంబులను వెలుంగుచు పుడమి శాశ్వతముగ

నిలచి వెలింగెను నారాజేంద్రుని కులసంభూతులుగ
ఇలలో బుట్టిరి వడియరాజులు యినకులగోత్రమున
చోళ రాజ్యమును పాలించుటచే చోళ్లావారనుచు
భూలోకమున పేరునహించిరి బుధవరులెన్నగను
ధర్మమార్గములు తెలిపినవారలు తమ్మికంటి వారు
నిర్మలమానసులై సత్కీర్తిని నెగడియున్న వారు
బత్తులనరుకగ గొడ్డేండ్లను చేపట్టినట్టి వారు
ఇత్తరి శ్రీగొడ్డేండ్ల వారలని యిలబేరొన్నారు
మానా బత్తులతో డకయ్యమును జేశినట్టి వారు
వాశికి నెక్కిరి బత్తుల వారన వసుధాస్థలియందు
విల్లుబూని రణరంగము జేశిన వీరులసంతతికి
వల్లెపు వారలను పేరుగల్గె బుధవర్యులు బొగడగను
రాజులకెల్లా వడియరాజులే రాజరాజులనుచు
ఈ జగంబులను శాసనంబులు యేర్పడగా దెలుపు
వడియరాజులకు కొడుకని చెప్పను వాత్కేతనరాజు
పుడమిలోన శ్రీయాదికాండమున బుధవరులెన్నగను
కందులాపు పట్టణ ఖేలన కమనీయాభరణా
సింధుబంధనా శ్రీరఘునందన శ్వేతాంబుజనయనా
శ్రీ భాస్కరకులవీరా బుధజన సేవితమందారా
వైభవేంద్ర ఘనపాపవిదూర వారధిగంభీరా
వసుధనభంబు జుక్కలును వార్ధులునద్రులు సూర్యచంద్రులున్
పసజెడకుండ భూస్థలిని భాశిలుచుండెడు నంతదాక నీ
రసిక వరేణ్యులా వడియరాజులసంతతి మంతుకెక్కుచున్
వసుమతి సర్వసంపదల వర్ధిలుచుండు ననారతంబునన్

క॥ శ్రీ వడియరాజవంశము
పావనమై యెల్లలోక పాలనమునకున్
దావలమై రవిచంద్ర ధ
రావళులున్నంతవరకు రాజిలుచుండున్

క॥ మంగళము వికర్తనకుల
పుంగవునకు యాతుధాన భూరిభుజంగో
త్తుంగ పతంగాధిపునకు
శృంగారవిలాసునకును శ్రీరామునకున్

సీ॥ పదియు నెన్మిది జాతులను దెల్ప
శాస్త్రంబులు కొన్ని చదివినాను
సంకీర్ణజాతులసరణి పల్మారులు
విసుగుజెందక బరీక్షించినాను
పలువిధశాస్త్రగ్రంథంబులు వచించు పురాణ
ఇతిహాసముల నాలకించినాను
ముసలివారెల్ల మామూలుగా జెప్పెడి
మంచి సామెతల యోచించినాను

గీ॥ వడియరాట్కులమెల్ల నీవసుధయందు
నిక్కము బరీక్ష సేయగా నకులంబె
దృఢముగా నమ్ముడంచును ఝుషుపు లేక
జెప్పితిని పెద్దలెల్ల క్షమింత్రుగాక!

అంకితము

కీ॥ శే॥ తమ్మికంటి వెంకటప్పయ్య గజపతి

కులోన్నతి మూలపురుషుకు

నన్ను కని - పెంచి - విద్యాబుద్ధులు గరిపిన

మా తండ్రిగార్కి,

మ॥ బుధవర్యుల్ బరితాపమంద కులజుల్ ఘోరంచు వాపోవగా
రుధిరోద్గారి విశాఖమాసమున శుక్లస్వచ్ఛ నేకాదశి
వదలెన్దేహము తమ్మికంటికుల సద్భాగ్యరాశిసోముండు భా
స్వదుభేదించియు వెంకటప్పయ్యగజపతి స్వర్లోకము నొందగా

ఇట్లు,

సుహృదయ-హృదయాహ్లాదకరుడు,

కె. టి. వెంకటస్వామి రాజు,

కులోద్ధారకులం.

గోత్రావళి.

మన వంశములో సప్తఋషులే గోత్రములుగ కాన్పించు
చున్నవి. కంచిలో : రెండే-రెండు గోత్రములు 1. కాశ్యప
(కాశి) 2. అత్రి (హారిత) మనవంశ కులగురువులు కంచిలో
యుండు "తిరుమలనల్లాన్ చక్రవర్తులు" అని మనవారి దేవు
రిండ్లలోయుండు తామ్రశాసనములు తెల్పుచున్నవి. చాల
కాలము క్రిందటనే మనవంశమును "తిరుమలనల్లాన్ చక్ర
వర్తుల"వారు ఏ కారణము చేతనో వదులుకున్నారు. షుమారు
300 సం॥ల నాడే మనకులమునకు గురువులు కరువైరి. తదు
పరి "అద్దంకి తాతాచార్యుల"వారు "కుంచాల - గుంజా,
దేరంగుల" వారికి మాత్రమే గురువులుగయున్నట్లు తెలు
చున్నది. తదుపరి మరికొందరు శిష్యులైనట్లున్నది. కొంత
కాలమునకు "తాతాచార్యు"ల వంశము క్షీణించుటచే, ఆ
స్థానమును "తిరుమల"వారు భర్తీచేసుకొని, నేడు అచ్చ
టచ్చట కొందరికి గురువులుగ కాన్పించుచున్నారు. నందిగామ
తాలూకాలోకూడ ఒక "గురు"వంశమున్నట్లు తెలుసు కుం
టిని. తిరుమలవారు - మూర్తిపల్లె అగ్రహారము - రేపల్లె
తాలూకా, తిరుమలవారి తావున మన వంశావళుల "గోత్ర
ములు - శాసకములు - పూసకములు" లేనేలేవు. కొన్ని
వున్ననూ చాలా తలక్రిందులుగ కన్పట్టును. కొన్ని గోత్రములు
మాత్రము సాలుగ కాన్పించును.

కంచిశాసనము — శా॥ శ ౧౦౧౧

1 కాశ్యపగోత్రము: తమ్మెర - సూర్య - బత్తుల - గొడ్డేంల
2 భరద్వాజ ,, : పైడికుండల - జంద్యాల - వల్లెపు - మల్లెపువ్వుల
3 అత్రి ,, : వేముల - రాజు - మొగలిపువ్వుల మిర్యాల - మన్నెం - నల్లేరు
4 వశిష్ఠ ,, : పసుపులేటి - మండి - ఓక్స
5 గౌతమ ,, : ఉప్పుతోల్

కంచిశాసనము — శా॥ శ ౧౦౪౨

1 పెనుగొండ, 2 కోటకొండ, 3 తిరుపతి, 4 చంద్రగిరి 5 తిరుమలకొండ, 6 బెల్లంకొండ 7 విజయనగరం. 8 అయోధ్య, 9 దర్శి, 10 గండికోట, 11 నంద్యాల. 12 మన్నెం.

యీ యింటిపేర్లు కాన్పించుచున్నవి. దర్శి అనువారు "వేముల" దర్శి నాగరాజు సంతతి అనిన్ని. అయోధ్య - "దేరంగుల" వారనిన్ని తెలుచున్నది.

ఆదికాండములో (డక్క-లవారి చరిత్ర)

1 తమ్మెర, 2 సూర్య, 3 బత్తుల, 4 జంధ్యాల, 5 మిర్యాల, 6 వేముల, 7 చాళుక్య,

—: పిహాబిడ్డని చరిత్ర :—

1 గోత్రము 2 శాసన 3 పూనకము

తమిళులు (అర్యులు) యింటిపేరునే గోత్రమంటారు, కర్ణాటకులు - మరాటీలు "రాజ-ప్రదాని" అని వాడుకలో వరుస - వావులు చూసుకుంటారు. అన్ని రాష్ట్రములలో "రాజ-ప్రదాని" అనునవి వాడుకలోయున్నవి. గోత్రము గనో, వావి - వరుసగనో, హెచ్చు - తగ్గుగనో వాడుకలో యుంచుకొన్నారు. సమ్మెజాతులను "బంట్రోతు"లంటారు.

కొండకాడు - సమ్మెకాడు - కోలుకాడు అని పెద్దలు విశదీకరించియున్నారు. ముందుగా "ఉప్పుతోల్" వారు ఉత్పన్నమై 700 సం॥కు పైగా అయినట్లున్నది. కోల్ కాడు "పల్లిగు" 441 సంవత్సరముల నాడు "పల్లిగు పెరుమాల్ దాసు"ను నిర్ణయించినటుల శాసనములు కాన్పించుచున్నవి. సమ్మెకాడు జననము శాసనరీత్యా ఎచ్చట బోధపడలేదు గాని, 500 సం॥ల క్రిందటనే యున్నట్లు నాకు ఊహ కందుచున్నది. కంచిశాసనము "ఉప్పుతోల్ - పన్నులేటి-చోళ్ళ" అని తెలుపుచున్నది. ఇంతకు వీరు చేయరానిపనులుచేసి, కులజులచే బాధింపబడి, ప్రభలమైన కులకట్టువలన, కులసేవ చేయుటకు "కులజులు-గురువులు" పై మూడువంశావలులను కట్టడిచేసినట్లు కొన్ని శాసనములు తెలుపుచున్నవి.

కొందరకు గోత్రములు-గృహనామములు చేయు పని వలన పూర్వమే మార్పుచెందినట్లున్నది. కొందరు పెద్దలవలన

తెలుసుకొనక మామగారి గోత్రముల తిలకించుకున్నారు.

మనవంశ మంతటికి - ఆపస్తంభసూత్రము

మిర్యాలవారి వంశములకు - భోదాయనసూత్రము.

అందరకు - అంబరీషప్రవర.

ఇంకా "శ్రీహరి" - హారిత = "శ్రీకుల"-(శ్రీనిల) యీ రెండు "విష్ణు-లక్ష్మి" అనే గోత్రములు ఏ కారణముచే పుట్టుకొచ్చినవో బోధపడుట లేదుగాని "మామ - అల్లుడు"గ యుండువారే "వేముల-తన్నీరు" అనువారలకే యుండుట చోద్యము. నా ప్రచారములో 25 సం॥ల అనుభవములో నున్నా. పెద్దలవలననూ, గురువుల వలననూ, శాసనముల ద్వారా, పురాణముల వలననూ, ఇంకా జనశ్రుతి నాధారము చేసుకొని ఊహాకందిన విషయాలు జోడించి తెలుపుచున్నాను. జనశ్రుతి నాధారము జేసుకొని నా ఊహలో వచ్చిన విషయమే చాలా ఋజువుగా యుంటుంది. యీ గ్రంధము ఏదో ఒక ఆధారముతోనే వ్రాయుట.

మన వర్గమునకు "గురువులు" కంచిస్వాములవారు "తిరుమలనల్లాన్ చక్రవర్తుల" అను యింటిపేరు గలవారు మాత్రమే. తదుపరి ఏ కారణము చేతనో "అద్దంకి తాతాచార్యుల"వారు కొందరకు గురువులైరి. "గుంజా(రి) పండరి బోయి" వీరికి ముఖ్యశిష్యుడు. శా॥ శ॥ ౧౨ శకములో "అద్దంకి తాతాచార్యుల" వారివద్ద "శిష్యుడైన"ట్లు "తిరుమల"వారు తెలుపుచున్నారు ప్రస్తుత "నెల్లూరుగుంజా" వారి

మూలపురుషుడు "గుంజా పండరిదాస్" అని తెలుచున్నది. పండరిదాస్ "భూతలపల్లె" పాలేటిబడ్డున నివాసస్థానమని తెలుచున్నది. పండరిదాస్ యిహాలోక సుఖముల త్యజించి, దైవభక్తిపరాయణుడై, ప్రతి సంవత్సరము "పండరినాథు"నకు. ఇచ్చటినుంచె "నూనె" తయారుచేసి పంపుచుండు వాడు. అందుచే వీరిగోత్రము "నూనెఅంపు" (నూనెంకుల) అని మారినటుల జనశ్రుతి పండరిప్రాంత్యము "గుంజా" వారికి, గోత్రమంటూ కాన్పించుట లేదు. కొందరు "పాండు" గోత్రమంటారు. యీగుంజా వారికి నేటికిని గుడికట్టు - దైవభక్తి, పూజలు-మహోత్సవములు పూర్తిగా యున్నవి.

అర్ధంకి తాతాచార్యుల వంశము నశించుటచే మన కులమునకు "కొందర"కు గురువులు కరువైరి. ఇదే అదనులో కులగురువులనబడు "తిరుమలనల్లాన్ చక్రవర్తు"ల వారు జగద్గురువులై మా కులమును వీడిరి. ఇట్లు గురువులు లేక కొన్ని శతాబ్ధములు గడచెను. 175 సం।ల క్రిందట "తిరుమల" వారు గురుకట్నము కోరిరి. గోత్రములు - వావులు - వంశావళి చెప్పలేక తికమకపడుటచే, వివేకులైన పెద్దలు వారిని తిరస్కరించిరి. మరికొందరు వారిని పోదోలలేక "గురువుల"ను సంతోషపెట్టజొచ్చిరి. నేటివరకు. అదనుచూచి దిగినవారే "తిరుమల" వారు.

మనకులజులకు అర్థివాడు "పిషాబిడ్డడు". యీ పిషాబిడ్డని కొన్ని వేలసంవత్సరములు పోషించిరిగాని, వారి సంతతి వృద్ధి లేనందున వారుకూడా క్రమేపి మానుకున్నారు.

నేడు 10 కుటుంబములవారు మాత్రమే గంజాజిల్లాలో యున్నటుల తెలియుచున్నది. వారు 40 యింటిపేరు - గోత్రములు 3 వారి నోటిద్వారా (పిచ్చిరగడ) బహుసొంపుగ చెప్పగలరు. వారితావున పురాణముగాని - శాసనముగాని లేవు. మనకులరాజచరిత్ర సొంపుగచెప్పగలరు. గురువులు-అర్థివాడు యాయుద్ధగు యీవిధముగ ఊగిసలాడుటచూచి, వివేకులైన మనపెద్దలు "కొండె-సమ్మె-కోలు" కాండ్లను నిలుపుకొని యున్నటులున్నది.

ఇట్లు,

కె. టి. అయ్యస్వామిరాజు.

కె. టి. వెంకటస్వామిరాజు.

—: నా ధీ క్ష :—

ని ర స న వ్ర త ము లు

1 రవికలు తొడిగించుటకు - 69 చోట్ల

2 మేళతాళములకొఱకు - 1 కదిరాయచెర్వు

3 వాహన ఊరేగింపులకు - 17 చోట్ల

4 నాతో పోట్లాడిన పరకులజులు - 127 గురు

5 నన్నెక్కువగ గౌరవించిన రెడ్లు-చౌదరీలు - 198 మంది
స్వకులజులు ఎంతవరకైనా సాహసులు. భక్తులు.

6 నాతో అవమానపడిన పరకులజులు - 4 గురు
ఉద్యోగులు - 3 గురు

నావలె ఆకారము - ఎత్తు - లావు - రంగున్నట్టి స్వకులజులే - యిద్దరు - 1 చెన్నపల్లె (మదనపల్లె)
2 పెరందురై (యీరోడ్) వీరిద్దరిని నేను చూడలేదుగాని నేనే వారని భ్రమించి, నన్ను కొన్ని చీకాకులుపెట్టిరి.

ఇట్లు,
కె. టి. వెంకటస్వామిరాజు,
కులోద్ధారకులు.

—: శాసనములలో :—

తమ్మక=తమ్మతక, విజయనగరం=వల్లపు, గండికోట=వల్లెపు సల్లీరు = చల్లా, మిర్యాల = మన్నం, మొగలి పువ్వుల = వల్లెపు. మల్లెపూవుల = వల్లెపు, జంధ్యాల = వల్లెపు, రాతు = తురక, కావేరి = కుంచపు, సన్న బియ్యము=కుంచపు, రాయణ=జరిపితి, పెనుగొండ = భయముతక, కోటకొండ=గాదెముతక, అయోధ్య=వేరం గుల, బెల్లంకొండ=జరిపితి అని అచ్చటచ్చట కాన్పించును.

మనవారికి దేవురిండ్లలో అనేక తామ్రశాసనములు కాన్పించుచున్నవి. ఆపూజించువారి వంశావళి - వారి బిరుదులు - వీరబిరుదులు, లిఖించియుందురు. గోత్రనా॥లు-గృహ నామములు, కొన్ని శాసనములవలననూ, మరికొన్ని "జనశ్రుతి" వలననూ, కొన్ని నా అనుభవమువలననూ తెలుపుచున్నాను. కొన్ని ఇంటిపేర్లకు ఏలాటి ఆధారము

లేనందున వదలివేసితిని (బ్రాకెట్లలో యుండునవి "మధ్య" అతుకుల బొంతగా తయారైనవి

నేడు వాడుకలో యుండు గోత్రములు - 1 కాశ్యప "కాశి", 2 అత్రి (హరిత). 3 భరద్వాజ, 4 వశిష్ఠ 5 గౌతమ, 6 విశ్వామిత్ర 7 జమదగ్ని అని తేలుచున్నవి.

	తానకములు
—: కాశ్యపగోత్రజులు :—	కాశి
1 తమ్మెక-తమ్మెతెక-తవిగ్మ శెట్టి	ఇనకుల
2 సూర్య (బొగ్గుల రాతు (తురక)	,,
3 భయముతెక- పనుగొండ-మ కుముతెక	,,
4 యిర్ల ముతెక-గాదెముతెక-కోటకొండ	,,
5 మల్లెబోయిన-ఒంటిపులి (పులి)	,,
—కాశ్యపగోత్ర-చోళవంశీకులు—	
6 బత్తుల (ముత్తన- కేతాని)	పిగిలి
7 తిరుపతి-చంద్రగిరి (శివరాత్రి)	శ్రీపావిళ్ళ
8 గొడ్డేండ్ల - (తిరుమలకొండ)	,,
—భరద్వాజగోత్రజులు—	
9 వల్లెపు-తన్నీరు (కోపూరు)	శ్రీకుల
10 రాయణ-బెల్లంకొండ-జరిపిటి	శ్రీనిల
(పీటల-రేవన-సంపంగి-మక్కెళ్ళ)	చేమంతి
(అచ్చి-కందుల-బూడిదల-కరుకు)	పాలవెల్లి
(బండి-గోవుల-ఎనుముల-నక్కా)	

యీ బ్రాకెట్లలో యుండువాటికి సరియైన ఆధారములు దొరుకలేదు.

— అత్రిగోత్రజులు —	శాసనకములు
11 వేముల (మల్లెం) రాజు (పల్లపు)	వేపకాయ
12 దార్నినాగరాజుసంతతి : వేముల	హారిత
13 ముగలిపువ్వుల-బండారు-(దండగల)	గండికోట-ఎర్రవద్లు
(సానంగుల-ముద్దంగుల-కుర్రపోతుల)	దిండిగల్లు-గుమ్మళ్ళ
(తేపర్ల-సాతర్ల-స్వామికేరి)	నరపతి
(ఆలకుంట-చింతల)	,,

— గౌతమగోత్రం —

14 ఉప్పు (తోల్) జటాపిటి-చెంబేటి	గౌతమ

— వశిష్ఠగోత్రిజులు —

15 పసుపులేటి (పస్పుల) చేరంగుల	కూర్మాదేవి
(దేవండ్ల-డేరా-మండి)	శివన్నమహాదేవ
16 ఓరుప్ప-బూరుప్ప) -	ఓరుగంటి-పుల్లగంటి

— వశిష్ఠగోత్రము చాళుక్యులు —

17 నల్లీరు-చల్లా-విడగొట్ట	నల్లంచి-శంఖు
(నంద్యాల-యర్లం-చేరకుల]	రాజేంద్ర
18 మిగ్యాల-మన్నెం (యిరుగదిండ్ల)	మిగ్యాల
(వందిపోటి) వీరికి భోదాయణసూత్రము	
19 గుంజా	సిద్దిని-నూనెంకుల
20 కుంచాల - (కుంచపు-మంజలి)	మోహిణీ-కావేరి
	సన్నబియ్యము-కుంచపు

తెలంగాణాలో "అతుకుల" యింటిపేర్లు మరికొన్నిఉన్నవి.

గోత్రము-శౌనకము లేగాక "పూనకము" అనియున్నది. యీ పూనకమనునది ఏమో నాకే 10 సం॥లు అర్థము కాలేదు. తంబళ్ళపల్లె కొండపై దేవాలయములోనున్న. పల్లిక పెరుమాళ్ళదాసరి తామ్రశాసనములో కొంతవరకు బయటపడినది.

... శౌనకము - చేయవలసినవి. ...

1 కాశ్యపగోత్రిజులు - జమ్మిపూజచేయుట
2 భరద్వాజ - తులసిపూజ (మల్లెపువ్వులు)
3 అత్రిగోత్రిజులు - శక్తిపూజ (మొగలిపువ్వులు)
4 గౌతమ ,, - వీరపూజ
5 వశిష్ఠ ,, - శంఖుతీర్థము (గురులింగం)
6 విశ్వామిత్ర ,, - బోధి (జమ్మి) పూజ
7 గుంజా ,, - వెంకటేశ్వరపూజ
8 జమదగ్ని ,, - లక్ష్మి (మోహిణి) పూజ

చేసితీరవలయును అని తెలుపవచ్చును,

— పూనకము (పూనకుము) —

1. కాశ్యపగోత్రిజులు:- ధర్మ- ఉతచాప వాడరాదు. నాగ సర్పములపై-గరుత్మంతులపై కోపముజూపరాదు.

2. భరద్వాజ:- మల్లెపుష్పములు వాడరాదు. తిరుపతి వెళ్ళిన ముందుగా "పద్మావతీ" దేవికి పూజలర్పించి - కొండ ఎక్క- వలయును.

3. అత్రి :- మొగలి రేకులు వాడరాదు. శక్తిపూజకు మొగలి పువ్వులు వాడుకొనవలయును. దేవమాను ఏభాగమైననూ యింట్లకు వుపయోగించరాదు

4. గౌతమ :- ఏప్రాణిని హింసించరాదు. చేయలారా చంపరాదు.

5. వశిష్ఠ :- దేవునిపూజకు శంఖుప్రమిద - శంఖుతీర్థము ముఖ్యముగా వాడుకొనవలయును.

6. విశ్వామిత్ర :- వరహస్వామి - శ్రీ వెంకటేశ్వరులు యిలవేల్పులు.

7. జమదగ్ని :- నైవేద్యమునకు సన్నబియ్యం వాడవలయును.

— యింటిపేర్లు మార్పుచెందిన విధము —

1. సూర్య :- వీరు గుఱ్ఱములనెక్కి (రాతు) తురకప్రభువు' లతో హోరాహోరిగా పోరాడుటవలన "రాతు-తురక"గ మారెను,

2. బత్తుల :- మాసాబత్తులతో పోరాడిన చోళులు.

3. వల్లెపు : తన్నీరు :- తమటం పేరెన్నికగ వాయించుటచే "తన్నీరు" వారంటారు. దేవురింటిలో యుండునది "తమటం-తన్నీరు"

4. జెర్రిపోతును చులకనగ పట్టుటవలన "జెర్రిపోతు" జరిపితి అని "వల్లెపు"వారికి మార్పు

5. వేములః- పల్లవునాడు (పల్నాడు) పాలించుటవలన,

6. స్వామికేరి :- తండ్రి కొడుకులు "స్వామి"కి వేరేవేరే పెట్టుకున్నారు.
7. చింతల :- చింతచెట్టుక్రింద మొండికులవ్యవహారం మాడుటవలన
8. కుంచపు :- కొంచపువాటికి ఆశించుటవలన
9. ఓర్స :- ఓపికగలవారు - బూర్స-ఓపిక లేనివారు
10. దేవండ్ల :- శ్రీ వెంకట్రమణుని వంశజులంటారు
11. పసుపులేటి :- గోత్రము మఱచినవారు
12. చల్లా :- చొల్లా (చోళ) రాజ్య పాలకులు
13. ఉప్పుతోల్ :- వీరదాసు సంతతి
14. నల్లిగ :- పెరుమాల్ దాస్ సంతతి
15. మన్నెం :- మన్నెం పాలకులు
16. యిరుగదిండ్ల :- పనులు యిరుగగొట్టుచున్నందున
17. పందిపోటి :- పందిని పోటీబెట్టి వ్యవహారమాడినవారు
18 బొగ్గుల :- శాసనరీత్యా లేదు. తపశ్విభోజరాజు (ఆదోని) వీరికిమాత్రమే వున్నది. వీరగ్రంథ రచనలో "తమ్మిశెట్టి- కాశ్యపగోత్రజుడ-బొగ్గుల గృహనామమం:"అని తత్వము వ్రాసిరి. వీరి ధర్మపత్ని తపశ్వి నాగమాంబ వీరిపుత్రుడు యోగిశ్రీ వెంకప్పగారు. భోజరాజమఠం.
19. ఒంటిపులి :- ఒంటరిగ పులితో పోరినవారు
20. శివరాత్రి:- శివరాత్రిరోజు పుట్టుటవలన

21. గొడ్డేండ్ల :- మా సాబత్తుల గొడ్డేండ్లతో నలుకుటవలన
22. వల్లెపు :- వల్లె కేతవరాజు (వాల్ కేతవ) సంతతి
23. పీటల :- పీటలు (గంపలు) వేసి భోజనము పెట్టినవారు
24. గండికోట :- గండికోట కమలజనకుని సంతతి.

వల్లెపువారింట రమణుల బిడ్డలు.

25 బండారు:- దేవిపూజలు చేసి "బండారు" పంచినవారు
26. విడగొట్టు:- పెండ్లి ! వెను వెంటనే వేరుపోవుటవలన
27. జటాపిటి:- జటాపిటిగ పోట్లాడుటచే
28 చెంభేటి : చెంబుతో కొట్టినవారు
29. కొమిర :- ఏ కి వరుస - వావులు తక్కువ

— కాశ్యపగోత్రిజులు - 100 కి 22 గలరు —

వీరికి చురుకు - కోపము జాస్తి. పౌరుషము - పట్టుదల పెద్దది. ముక్కోపులు. స్నేహితమునకు - బంధుత్వమునకు, మంచికి - మంచివారు. యీగోత్రిజులు అనేకచోట్ల "గ్రామముల" తో డీకొన్న వారు - ప్రిజ్ఞగ నిల్చినవారున్నారు. తగవును పెంచుటకు - తగ్గించుటకు చాలాపనివారు సమీప బంధువైననూ తప్పున్న క్షమించరు. వీరు చెప్పినది తప్పు! ఇతరులు తప్పిన ఒప్పరు!! మార్ఖపట్టుదల గలవారున్నారు. తపస్సంపన్నులు - జ్ఞానులు - దైవభక్తులు, త్యాగులు అనేకులున్నారు.

వీరింటి నారీరత్నములు అత్త - మామ - భర్తలపై ప్రేమ కలిగి వర్తించెదరు. పట్టుదల - కోపము గలవారు మెలకువ

గలిగి యుందురు. నాగరికత - మాటలు - మధ్యస్తము యీ
స్త్రీ పురుషులు కలివముమాట - నిజము మాట్లాడుదురు.

— చోళవంశీకులు - ఇవి ఎక్కువగుణములు —

వీరికి పౌరుష మెక్కువ. వీరెట్టిపనిచేసినను త్వరలో నెరవేర్చజాలరు. ఆదిప్రభలముగాని - అంత్యమున పట్టుదల లేదు. వీరు ఏలాటిపనిచేసినను అర్ధముమాత్రమే అతిత్వరలో నెరవేర్చెదరు వీరింటి నారీమనులు విభునిపై ప్రేమకలిగి యుండెదరు. ఇతరులపై అర్ధ ప్రేమ

యీ గోత్రిజులు ఏవిషయమునైన హెచ్చించుటకు - తగ్గించుటకుకూడా ఘనవారు. వీరుసొత్తు పట్టుదల నిజము మాట్లాడెదరు. చాలావరకు కులపెద్దలుగయుందురు. కులజుల కట్టుగ నిలుపుకొని ఉండగలరు. ఏసౌకర్యమునకైనా పోరాడు నపుడు యీగోత్రిజులే ప్రధానపాత్ర వహించెదరు. సాధించే వరకు విశ్రమించరు. జీవితాంతమువరకు పట్టుపట్టే యీ గోత్రిజులు:- తపస్వి భోజరాజు - వీరు భోజరాజ మఠం (ఆదోని) స్థాపించి అన్నికులజులకు యోగగురువులై "తరించిన" మహనీయులు.

నా ప్రచారములో ఎదురుతిరిగినవారు వీరే.

1) మాగల్లు 2) గుంటూరు, 3) పలవలపల్లె,
4) శివసముద్రము, 5) లక్కవరం, 6) పోలవరం
7) మార్కాపురం.

— 2. భరద్వాజగోత్రీజులు - 100కి 16 మంది కలరు. —

వీరికి పౌరుష మెక్కువ, కోపము రెట్టింపు. పట్టుదల - కపటము బొత్తుగలేదు. వీరు కయ్యమునకు వెనుకాడరు. బూతుమాటలు జాస్తి కొట్టుకొనుటకు - యితరుల చెడ గొట్టుటకు పూనరు. వీరిదగ్గర కుత్సితబుద్ధి రేణువంతగూడ లేదు. ఎంతవారినైన అనవలెననుకొనినమాటను జంకు లేకుండా అనేస్తారు వీరిలో కులపెద్దలుగ జ్ఞానులుగ చాలా మంది వున్నారు.

వీరింటి నారీమణులు, యింటివారితోను - బయటివారి తోను ప్రేమగలిగి వర్తించెదరు. వీరితో కయ్యమాడక స్నేహి తముగ వర్తించిన చాలమంచివారు. ఎట్టిమాటనైనా దాప రికము చేయరు. ఎట్టివారినైనా మోసగించుటకములేదు. ఖచ్చి తముగ మాట్లాడెదరు కయ్యమాడుట వీరికి సంతోషమే. వీరిలోఅనేకులు జ్ఞానులుగలరు. వీరింటనారీరత్నం:- విద్యావతి, జ్ఞానవతి, వనితాశిరోమణి. అందులో నేటికి పూజ్యరాలు "శ్రీఅలివేలు మంగమ్మదేవి" యవారుభర్త "శ్రీవెంకటేశ్వర్లు" వారితో పోట్లాడి అలివేలుమంగాపురము కట్టించియున్నదే!! ఇక వీరిసంగతి వేరే! చెప్పపనిలేదు. భర్తమాట ధిక్కరించరు గాని! చులకనచేసిన ఒప్పరు!! యీ స్త్రీ పురుషులు స్నేహ మునకు_బంధుత్వమునకు ప్రాణమునిచ్చువారు శతృత్వము నకు పరిహాసకులు. వీరికోపము క్షణములో చల్లారును.

వీరు కనుక్కైన తెలివిగలవారు. వీరికి కోపమెక్కువై ననూ, శాంతించిననూ లోబడిననూ క్షణములో చల్లారును. చాలావరకు వీరు కులపెద్దలుగ యుండెదరు వీరు కుల పెద్దలుగాయున్నచో కులము కట్టుగాయుండును గాని, కులపెద్ద పెద్దరికము వద్దంటారు. అన్నికులము తో ముందుకు నడచుటకు సిద్ధముగాయుందురు. కులోద్ధారణలో ముందుకు నడిచే వారే వీరి శాసనము "శ్రీకుల-శ్రీశైల" - "జంధ్యాల-మల్లెపువ్వుల" అని వంశపరంపర తెలుపుచున్నారు. అందుచే "శ్రీమహాలక్ష్మి"ని కన్నవారని తెలుచున్నది జనశ్రుతి నాధారము చేసు ని చూచిననూ వాల్ కేతవరాజు పుత్రి. అలివేలు మంగమ్మ వీరింటి రమణిఅని లోకవాడుక. వాల్ కేతవ (వల్లె-కేతవ) రాజు సంతతి (వల్లెపు) అయినందున వీరి శాసనము "శ్రీ" అని పేరుగాంచిరి. వీరిలో కార్యసాధకులు జాస్తి. ఘుట్టిపట్టు లేదు.

— అత్రిగోత్రజులు - 100 కి 18 మంది కలరు —

వీరికి కోపము - పౌరుషమెక్కువ. ధైర్యము తక్కువ. మర్యాద తక్కువవారు. కులజులను గౌరవించరు వీరు బహు మొండి మూర్ఖపట్టుదలగలవారు. వీరు తాగిన - ఇంకా త్రాగుడే జాస్తి. వేములవారింటి రమణి, పట్టుదలగ (వేపమాను) యల్లమ్మదేవత చెట్టువద్ద, ఒంటికాలిపై అహోరాత్రములు తపస్సుచేసి తరించినదని వదంతి ఆమెయే "హారిత" బ్రహ్మచారిణి. యీమెనే యీవంశజులు వేపమానువద్ద

పూజిస్తారు. వీరికి కొందరకు "హారిత" గోత్రము వీరింటి
రమణులు మూర్ఖపట్టుదలగలవారు భర్త పోట్లాడిననూ ఒప్పు
వారు కారు. మల్లెం-పల్లపు-బండారు వీరు పట్టుదలగలవారు.
ఓర్పుతక్కువ మొత్తముపై ఉత్తమమైన స్త్రీలు. యీగోత్రి
స్త్రీ పురుషులకు డంభము-మొండి జాస్తి. చులుకు-నాగరి
కథ, సంసారజ్ఞానము కలవారు.

వీరు పౌరుషముగలవారు. ఛేదించిన యింటిఅల్లుడను
కూడా గౌరవించరు. మిత్రిత్వమునకు చాలామంచివారు.
బంధుత్వమునకు ప్రేమలు తక్కువ. యీగోత్రిజులు చాలా
మంది ఉన్నతఃపదవులనున్నారు. వీరు చాలావరకు కుల
పెద్దలుగయుందురు. వీరు పెద్దగానోరువిప్పి చిన్నతీర్పుచేస్తారు.
వీరిలో ఒకచిత్రిమున్నది "పెద్దలు" వేరు. ఇతరులు పెత్తనం
చలాయింపుచేస్తూయుంటారు. కడకు పెద్దవలనగాని తెగదు.
వీరిలో కార్యసాధకులు – పట్టుదలగలవారున్నారు.

— గౌతమగోత్రిజులు —

వీరు ఏవంశమువారో "కొండెకాడు" అని గౌతమ
గోత్రిమని వంశపరంపర వారేచెప్పుచున్నారు. వీరు జ్ఞానులు-
పట్టుదలగలవారు చివరకు ఏపనిని సాంతముగ సాగనివ్వరు.
భక్తులు-సంసారజ్ఞానులు-ఆచారసూత్రులు. యీ స్త్రీ పురు
షులకు గర్వమనునది సున్న. గౌరవస్తులు-గౌరవనీయులు. వీరికి
అవసరకోపముమాత్రిమే కలదు. వీరు కులజుల ఆచార వ్యవ

హారములలో గుండెకాయలాంటివారు. వీరు స్వకులసమ్మేకు మూలపురుషులు. వీరింటిపేరు "ఉప్పు-తోల్" అనుటకు కారణమున్నది. వీరి మూలపురుషుడు "వీరాదాస్". ఏదో తప్పుచేయుటవలన కులజులు - కులగురువులు కంచి "తిరుమల నల్లాన్ చక్రవర్తి మాధవాచార్య"లకు తెలిపిరి. వారు యీ తప్పుచేసిన వీరాదాస్‌ను ఉప్పుబస్తాలో 7 ఘడియలు ఊర వేసి తీసిరి. అప్పటికి వీరాదాస్ చావక శరీరమంతా ఉప్పుచే పట్టి తెల్లగాయుండెను. అందుచే "ఉప్పుతోల్" అని పిలువ బడుచున్నారు. అటుపై కులపెద్దలు వీరాదాసును కొండేకాడు అని బిరుదుయిచ్చిరి. అప్పటినుంచి వారివంశజులు (వెంకటే-జటాపిటి) కొండేపతులని పిలువబడుచున్నారు.

— వశిష్ఠగోత్రిజులు - 100 కి 18 మందికలరు. —

వీరు సమ్రప్రజ్ఞ పౌరుషముగలవారు. యుక్తిపరులు, పట్టుదలజాస్తి. అద్దంకి తాతాచార్యులవారి శిష్యులు. వీరి శాసనము తిరుమల వారి (మూర్తిపల్లె అగ్రహారము) తావున ఉన్నటుల తెలుపుచున్నారు. వీరికి సెమ్మెకాడు అను బిరుదు ఉప్పుతోల్ వారు యిచ్చిరి. వీరింటిరమణులు సంసారజ్ఞానులు. మంకుపట్టుదల గలవారు. శుచి-శుభ్రతలు గౌరవించెదరు. శ్రీ తిరుపతి వెంకట్రవణులు వీరి మూలపురుషుడని ప్రతీతి. బీబీనాంచారికి ఆచారమిచ్చుటలో పసుపు-కుంకుమ ఏరుపారు నటుల స్నానము చేయించినందున "పసుపులేరు" పసుపులేటి

అను గృహనామము పొందినటుల కొందరు వాడుచున్నారు. ఇంతకు వీరి వంశావళి శాసనము ఎచ్చట దొరుకుట లేదు.

వీరు పట్టుపట్టినట్లే చూచుటకుంటారేగాని వదలినది కూడా అర్థముకాదు. వీరు యితరులబలమైన ప్రోత్సాహ ముండిన రెట్టింపు సహాయము-సాధింపుకూడా చేస్తారు. వీరు జాత్యుద్ధరణలో తీవ్రమైన కృషిచేసినవారున్నారు. వీరికి జ్ఞానము-టక్కు-కూడా జాస్తే.

— చాళుక్యవంశజులు - 100 కి 10 మంది కలరు —

వీరు చోళరాజపుత్రి "రాజసుందరి" సంతతి. కులో త్తుంగచోళుడు చోళరాజ్యమును పాలించుటచే "చోళ - చోళ్ల" అను గృహనామమందిరి. నేడు "చల్లా" అంటారు. నల్లీరు పెరుమాల్ దాసరి వీరి మూలపురుషుడు. వీరు దొమ్మరి పడుచుతో సఖ్యమొనరించినందున, కులగురువులు సున్నపు రాళ్ళలో ఊరవేసిరి. అప్పటికి బ్రితికియుండుటచే వీరికి కులము 101 బిరుదులుయిచ్చి గౌరవించిరి. విడగొట్టినవారికి కులమిచ్చినందున "విడగొట్ట" విడగొట్టువారని లోకవాడుక.

యీ ఆరువంశజులకు మూలపురుషుడు రాజరాజ నరేంద్రుడు. వీరికి పౌరుషము-పట్టుదల ఉన్నదిగాని. ధైర్యము లేనే లేదు. వీరిది తెలివిగలవంశము. అబ్బినజుట్టు పట్టుటలో మేటి మొనగాండ్లు. ఎదురు తిరిగినవారి జోలికిపోరు. వీరు

భక్తులు గౌరవనీయులు. వీరికి కొత్తవారిపై ప్రేమ-బంధువు
లపై కోపము అధికము. వీరు ఆడినమాట వెంటనే మాయము
చేస్తారు. మాటలు గప్-చుప్ చేయుటలో వీరే అధికులు.
వీరనినమాట తప్పినట్లు ఋజువుచేసిన యితరులపై మోపెదరు.
వీరికి దైవపూజయందు- భార్యాపిల్లలయందు అమిత ప్రేమ
వీరింటి నారీరత్నములు అత్తమామ భర్తలయందు ప్రేమ
కలిగి వర్తించెదరు ఇట-బయటకూడా సఖ్యతగయుండుటలో
పేరెన్నికగలవారు. అయితే కలహప్రియులు పట్టుదలగల
వారు. యుక్తిపరులు. కోపముజాస్తి. వీరింటి చంటిబిడ్డ
ఏడ్చినను త్వరలో ఏడ్పుమానదుగదా ? వీరు బంధువులను
చులకనగచూస్తారు. వీరు స్వకులోద్ధారణలో ముఖ్యముగ
మిక్కిలిగ యుపయోగపడువారు. మాటలు త్రిప్పుటలో వీరికి
పైదెబ్బ మరెవ్వరు లేరు. నవీనశృంగారప్రియులు విడగొట్ట
వారు వెన్వెంటనే తల్లిదండ్రులలో వేరుబోవుచుందురు కాని
రెట్టింపు ప్రేమకలదు. యీవంశజులు అన్నిజిల్లాలలో కలరు.
వీరు కులోద్ధారణలో కొదమసింగములవలె చురుగ్గ పనిచేయ
గలరు వీరివలననే స్వకులోద్ధారణరథం పరుగులెత్తినది. యీ
వంశజులను తిట్టినను పొగిడినను "దండము" పెట్టు అల
వాటు చిన్న-పెద్దలలోకూడాకలదు. అందులకే వీరు గౌరవ
నీయులు. యీ స్త్రీ పురుషుల కుమ్మక్కు-అభిమానము బహు
దొడ్డది. పాత-కొత్తలేక ఎల్లప్పుడు ఒకేమాదిరి గౌరవించ
గలరు. అన్నిలక్షణములుకూడా చాలామంచివని యే చెప్ప
వచ్చునుకాని "దగ్గిర బంధుమిత్రుల" చీకాకుపఱచే చెడు

గుణమున్నది. యీవంశమువారు కులోద్ధారణలో 600 మంది పైగా కార్యదర్శులు గలరు.

గుంజా : పండరిగుంజావారు అని ప్రతీతి వీరు చాలా ఓపికగలవారు డబ్బును ప్రేమగజూతురు దైవభక్తులు. సంసారజ్ఞానము పూర్తిగా కలదు. వీరు మనస్సులోమాట ఆప్తునికి కూడ జెప్పరు. చెప్పునదొకటి చేయునదిమరొకటి. యితరుల పొత్తుపై భ్రాంతిలేదు. వీరు బెల్గాం-కొల్హాపూర్-నెల్లూరు జిల్లాలలో పూర్తిగా కలరు. వీరు ఏదేశములోనైనా కుప్పగా ఒకప్రాంత్యమేయుంటారు. వీరికి గుడ్డికట్లు ప్రాముఖ్యము. మరాటీగుంజావారికి పండరినాథుడు యిలవేల్పు వీరు వీర కోల్పులు బహువేడుకచేస్తారు. వీరు బంధుమిత్రులయందు అమిత ప్రేమకలిగి వర్తించెదరు. ముందుజాగ్రత్తగలవారు. వీరికి అద్దంకి తాతాచార్యులు గురువులు.

— స మ్మె జా తు లు —

1. యుప్పా (తోల్) చెంభేటి-జటాపిటి-కొండాపతి
2. పసుపులేటి, దేరంగుల-ముండి-దేవండ్ల-సమ్మెపతి
3. చల్లా-విశగొట్టు-నంద్యాల-యర్లం-సల్లిరు-కోలుకాడు

సింహాసనము - చదరువేయుటకు

స్వకుల-పరకుల చిన్నపెద్దలారా ? సమస్త సభా జనులారా ? పదివేలు తల్లికులస్తులారా ?

సాలు-మూల, దేవర-దేశం, ఎద్దు-వేల్పు, తమటం-తన్నీరు, కంచ-చల్ కోల, విబూధి - పిరగంధము, ముద్రి-ముడుపు, హద్దు-ఆచారము, పద్దు-పావుడా, పాది-కతాను, రుద్రాక్ష-భద్రాక్ష. బ్రాంహ్మలు-బత్తులు, నగరు-నాయని వారు, దొరబిడ్డల్-గురిశాల్లు, రెడ్డి-కరణం, కాపు-కంపటం, శెట్టి-శానవారము, కులం-వగకులం, స్తళం-పర స్తళం, సగర చక్రవర్తి వంశస్తులకు ఏడు-మూడు తరాలనుంచి, ఆచారము గలవారికి నిర్మించిన సింహాసనము, ౧౦౧ బిరుదులు, ౧౮ దండువాయిద్యములకు ఒప్పిన మనకులజులకు తగునైన సింహాసనము.

సాలు-మూల సరిగ్గా చెప్పి, పండ్రెండు కంభాల పచ్చని పందిట్లో, భగవంతుని ప్రార్థించి, సభాసదులకు నమస్కరించి బంగరు రవ్వల చల్లా- పట్టుకుచ్చుల సన్న కంభళి సింహాసినము వేస్తూయున్నాను. ఇందు యేలాటి లోపాలోపయులున్ననూ, చిత్తగించి, మీ మనస్సు కటిగి, నా మనవి అంగీకరించి, సింహాసనము వేయుటకు సెలవుదయసేస్తిరా ? కొలువుస్వాము లారా ?

అని సమ్మోజాతులు చెప్పి సింహాసనము వేయవల యును. ఎవరైన ఆక్షేపణ తెలిపిన, వేయరాదు. కారణము తేల్చుకొనవలయును.

వివాహాము : మన కులజులు సామాన్యముగ వివాహము నూతనదంపతుల దోసిళ్ళలో పాలుబోసి ప్రమాణము

చేయిస్తారు, మరి పాలజావ్వి చెట్టుక్రింద బావచేయిస్తారు. తలంబగాలనునవి లేవు. రాజుల పెండ్లితంతు యింతే. పెద్దల దీవనలతో ముగించెదరు.

చావుసమారాధన :- పెద్దదినం :- మేకను బలియిచ్చి కులజులు యావన్మందికి భోజనము పెట్టెదరు. మేకబలి యజ్ఞమునకు సమానమని కొందరు తెలుపుచున్నారు.

(శ్రీ) మల్లిఖార్జునస్వాములవారికి "తమ్మక" వారు పెద్దలుగను, ధర్మకర్తలుగను ఉన్నటుల శాసనములు కాన్పించుచున్నవి. శ్రీ మల్లిఖార్జున స్వాములవారి నివాసస్థానము "శ్రీశైలము".

(శ్రీ) శ్రీశైలమల్లిఖార్జున స్వాములవారియొక్క ఆవులు-జోడుపెయ్యలు-కోడెలు:- వీటను "తమ్మక" వారికి రాజులు-పెద్దలు (శా॥ శ 14) ఒప్పజెప్పి, దేవాలయ ఉద్ధరణను, పూజలను కాపాడవలశినదిగా "ధర్మకర్తగా" గా నిల్పియున్నారు.

గుంటూరు నరసింహస్వామి దేవాలయములో కళ్యాణ మండపముపైనుండు శిలాశాసనమును చూచినఎల్లరకు సత్యము బోధపడును. అలనాడు ప్రజలకు-వేల్పులకు హాస్తి "గోమాత" అని జగమెఱింగిన సత్యము. స్వాములవారికి ఉన్నహాస్తికి ధర్మకర్తలుగను - పెద్దలుగను "తమ్మక" వారిని రాజులు-ప్రజలు-గురువులు యేర్పాటుచేసియున్నారు.

ఆవులవలనవచ్చు ఆదాయము (పాలు) - దేవునికి - సమర్పించి మిగిలినవి "తమ్మక" వారు అనుభవించవలసినది. యిందులకు తప్పిన "తమ్మక"వారి రొమ్మున ఈశ్వరుని త్రిశూలము విరుగును. యీ ఆవులను ఆపరించిన రాజులకు "కాశి" గంగలో గోవులను కోసిన పాపమునకు పాల్పడుదురు.

అని శాసనమువలన తేటతెల్లమగుచున్నది. తమ్మక అను గృహనామము నేటికి "తమ్మక"-తమ్మతక"గ మారియున్నది. మా గృహనామము "ఏ" కులములోకూడా లేదని రూఢిగా చెప్పగలను.

శ్రీ దేవి మూలికా ఫార్మశి

దేవి - రిజిష్టర్డు - పులి

శ్రీ కె. టి. వెంకటస్వామిరాజుగారిచే తయారుచేయబడినవి.

2) గురురాజరసాయణము :- దగ్గు-క్షయ-ఉబ్బసములకు.

3) అజీర్ణభైరవి :- పిల్లల సమస్త వ్యాధులు హరించి - పుష్టి తుష్టి కలుగజేయు సిద్ధౌషధము.

4) గురుపలాస్త్రి :- పుండ్లు - కురుపులు - మేహవ్రణములు- పిల్లల కరపాణి మొ॥ వాటిని (గారడీమాదిరి) మాన్పును.

5) గురుఅంజనము :- శుక్లము - పొర (లేత - ముదురు) కోసివేయును

6) భల్లాతకీక్షారరసాయణము :- కీళ్ళవాతములు - సవా మేహములు - దీర్ఘకాలపు కడుపునొప్పులను చండాడి వేయును. సంతానము అక్కరలేనివారికి బహుశ్రేష్ఠము.

7) గర్భశోధిని :- భేదిమాత్ర. కడుపులోయుండు నులిపురుగులు - జిడ్డు శుభ్రముగ తీసివేయును. తిక్కకడుపునొప్పి యేలాటి దుర్గుణములుండవు.

ఏజంటు :

బి. వి. సుబ్బారెడ్డి.

బెబ్బులి మూలికా ఫార్మసి.

కందులాపురం.

వయా కంభం - కర్నూలు జిల్లా.

వడియరాజ చరిత్ర.

అచ్చులో నున్నది.

[illegible] చరిత్ర త్వరలో అచ్చగును. అందు అనేక విషయము[illegible]
రాజులు - రాజవంశజులు - వంశవృక్షములు, [illegible]
మునకు సంబంధించిన రాజ చరిత్రలున్నూ, పూర్వ - [illegible]
ఆచారములున్నూ, నేటి వరకు [illegible] సౌకర్యము[illegible]
మొదలగు విషయములు విశదముగ తెలుపబడును గోత్రావ[illegible]
[illegible] చరిత్ర, నా అనుభవము పై - శోధన - సాధనలోనున్న[illegible]
పురాణములు, తామ్ర - శిలాశాసనముల [illegible] తెల్పు[illegible]
[illegible]లు, జనశ్రుతిన్ని :-

1. పేజీలు — రు 2 లు మాత్ర[illegible]

[illegible] చరిత్ర.

[illegible]

శోధనలో - సాగించినది. వంశావళులు - [illegible]
చరిత్ర - మత చరిత్ర - నేటి ఆచారములు మొదలగు వి[illegible]
ములు తెలుపబడును. ఇదింకను అచ్చు లేదు. అనేక విష[illegible]
ములు విశదీకరింపబడియున్నవి

[illegible] - కార్యాలయములో దొరకును.

ఇట్లు,

కె. [illegible] వెంకటస్వామి [illegible]

అనురాజ్యోతి ప్రెస్, [illegible]పురం.